


### యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సుధాకర్ బాబు ఆధ్వర్యంలో

# సోనియా కోలుకోవాలని వెయ్యిగొంతుకల ప్రార్థన










హైద్రాబాద్: స్థానిక విజయాగార్డెన్స్ లో యూత్‌కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు టి.జె.ఆర్.సుధాకర్ పర్యవేక్షణలో సోనియాగాంధి కోలుకోవాలని 'వెయ్యిగొంతుకలప్రార్ధన' నిర్వహించారు. హైద్రాబాద్ పరిసర ప్రాంతాలనుంచి కాపర్లు, విశ్వాసులు పాల్గొని ప్రార్థించారు. రాష్ట్ర యూత్‌కాంగ్రెస్ అధ్యక్షులు టి.జే.ఆర్.సుదాకర్ ఇటువంటి కార్యాక్రమాన్ని ఏర్పరచినందుకు పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కాపర్లు అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ ప్రముఖులు పాల్గొని ప్రార్థించారు. మాజీ ముఖ్యమంత్రి కె.రోశయ్య, కె.వి.పి.రామచంద్రరావు, మంత్రి శ్రీమతి జె.గీతారెడ్డి, ఎంపీలు వి.హనుమంతరావు, కె.కేశవరావు, అంజన్‌కుమార్‌యాదవ్ లే గాక మాజీఎమ్మెల్సి శ్రీమతి గంగాభవానీ తదితరులూ పాల్గొని ప్రార్ధించారు, ప్రసంగించారు. రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులైన టి.జె.అర్.సుదాకర్ చేసిన ఈ వినూత్న కార్యక్రమంపట్ల అందరూ హర్షాతిరేకాలు వెలిబుచ్చారు. ఇంత మంది ఒకేచోట కూడి దేవునిని, యేసుక్రీస్తుని ప్రార్థిస్తే వారు ఆ ప్రార్థనను తప్పక వింటారన్న నమ్మకాన్ని అందరూ కలిగున్నామన్నారు. అందువల్ల తమ ప్రియతమనాయకురాలైన శ్రీమతి సోనియాగాంధీ అతి త్వరగా కోలుకుని ఎప్పటివలే తమకు దిశానిర్దేశాన్ని చూపుతూ నడుపుతారన్న ఆశాభావాన్ని వ్యక్తపరచారు. పేదవాడను, అన్నింటా చిన్నవాడనైన నా లాంటి వారెందర్నో ఉన్నత స్థానానికి నడిపించిన నాయకురాలు శ్రీమతి సోనియాగాంధీ అని కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన యువజన కాంగ్రెస్ అధ్యక్షులు టి.జె.ఆర్.సుధాకర్ ఎంతో వేదనతో పలికారు. ప్రార్థించుటకొచ్చిన వారందరికీ వందనాలు తెలిపారు. ప్రేమవిందు ఏర్పాటుచేసారు. రవాణాసదుపాయాలు చేసారు.




కార్యక్రమంలో పాల్గొన్న వారందరూ 'క్రైస్తవనాడు'ను ఆసక్తిగా చదువుచున్న దృశ్యం

---

❖ పంచేకొద్ది పెరిగేదే విద్య. అది తరగనిది, ఎవరూ దోచుకొనతగనిది. వారసత్వంవల్ల సంక్రమించేదికాదు.


# మురళీమోహన్

# 'జయభేరి' ద్వారా వికసింపజేస్తున్న విద్యాకుసుమాలెన్నో!



అవును! ఇది నిజం. సుమారు 900 మందికిపైనే విద్యార్థులను చదివిస్తున్నారు మురళీమోహన్. వారు తమ సంస్థ తరపున చదివించేది సామాన్య చదువలను కాదు. డాక్టర్లు, ఇంజనీర్లు తదితర ఉన్నత చదువులు చదివేవారినే. తన తదనంతరం కూడా ఇట్టి సేవాకార్యక్రమం నిరంతరం సాగేందుకు ఓ వందకోట్లు డిపాజిట్ చేయాలన్నది ఆయన ఆలోచన. 'కుటుంబాలు' నిర్మించమన్న దేవుని మాటలు మురళీమోహన్ వంటివారి ద్వారా నెరవేరుట తెలిసి 'క్రైస్తవనాడు' ఆయనకు, వారి సహచరులకు అభినందనలు తెలుపుతోంది. అట్టి కుటుంబాల కోసం క్రైస్తవులు తప్పక ప్రార్థించాలి. అందు తరతమబేధాలు లేవు. కులమతాల ప్రస్థావన అసలే లేదు. దేవుడు అందరికీ తండ్రి. 'క్రైస్తవనాడు' దైవచిత్తాన్ని ప్రకటించుటలో ముందుంటుంది. లోకోపయోగమైన క్రియలు చేస్తున్న అందరికోసం 'క్రైస్తవనాడు' యాజమాన్యం తమ కుటుంబ ప్రార్థనలో గుర్తుచేసుకుంటుందని తెలియజేయుటలో సంతోషిస్తుంది. అట్టివారికోసం 'క్రైస్తవనాడు' పాఠకులూ ప్రార్థించాలని కోరుతుంది.

# పిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొత్స మాటల్లో...



❍ సంక్షేమపథకాలు సక్రమంగా అమలౌతున్నాయి. మేంతగ్గించలేదు, అలా తగ్గించామని నిరూపిస్తే రాజకీయాలనుంచి తప్పుకుంటా.

❍ సంక్షేమ పథకాల్లోనున్న లొసుగులను, అన్యాయాలను అరికట్టాం.

❍ నీ నిజాయితీ నిరూపించుకో, తండ్రికి మంచిపేరు తెచ్చు అని జగన్‌తో మొర్రపెడుతున్నాం. అది జగన్‌కి మంచిది.

❍ వైయస్‌ని అభిమానించేవానిగా ఆయనపై ఎటువంటి అవినీతి నిరూపణ కాకూడదనే కోరుకుంటున్నాం.

❍ వైయస్ రెండో తేదినే చనిపోతే ఏడవ తేదికల్లా ఇన్‌కంటాక్స్ నోటీసు జగన్ అందుకున్నారు. ఇన్‌కంటాక్స్ ఓ నోటీసు ఇచ్చేందుకు ఎంత సమయం పడుతుందో మనకు తెలియంది కాదు, అంటే వైయస్ ఉన్నప్పుడే ఇన్‌కంటాక్స్ వారు జగన్ విషయాన్ని పరిశీలిస్తున్నట్లు ఎవరికైనా సుళువుగానే తేలుస్తుంది. ఇలా అనేక సమస్యలపై పిసిసి రాష్ట్ర అధ్యక్షులు బొత్స మాట్లాడారు.

❍ చరిష్మాగల నాయకులు కాంగ్రెస్ లేరన్నదానికి కాంగ్రెస్ పార్టీయే ఓ చరిష్మా అని వెంటనే బదులిచ్చారు బొత్స.

❍ వైయస్ ఎక్కడా 'నన్నుచూసి' ఓటేయండని అడగలేదు. అందువల్ల విజయం కాంగ్రెస్‌దేగాని వైయస్‌ది మాత్రమే కాదన్నారు. వైయస్ 'ఇందిరమ్మరాజ్యం' కోసమే ఓటేయమన్నారు.

❍ రాజశేఖరరెడ్డి బొమ్మలేనప్పుడే నేను కాంగ్రెస్ ఎంపీగా ఎన్నికైన వాడినన్నారు.

❍ రాహుల్ గాంధీకి అనుభవంలేదన్నదానిపై అనుభవం గూర్చి చెబుతూ వైయస్ ఇంట్లో ఓ వందసార్లు భోజనం చేసాను. విజయమ్మే పెట్టేవారు. జగన్‌ని ఓ రెండుసార్లే చూసాను. నాకే ఆయనెప్పుడు అగుపడలేదు. ఇక రాజకీయ అనుభవం జగన్‌కు ఏపాటి ఉంటుందో మీరే ఆలోచించండన్నారు. అందువల్ల రాహుల్ తో జగన్ పోల్చుట తగదన్నారు.

---

### 'పద్మశ్రీ' ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు ముఖ్య అతిథిగా

### సెయింట్ లూక్స్ మైనార్టీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో

# ఘనంగా జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

***విశాఖపట్నం :*** స్థానిక ఎండాడ ప్రాంతంలోగల సెయింట్ లూక్స్ కాలేజ్ ఆఫ్ నర్సింగ్ విద్యాసంస్థల క్యాంపస్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా పద్మశ్రీ అవార్డు గ్రహిత ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు పాల్గొన్నారు. సెయింట్ లూక్స్ మైనార్టీ ఎడ్యుకేషనల్ సొసైటీ వారు ఈ కార్యక్రమాన్ని ఘనంగా జరిపారు. సంస్థాదిపతి ప్రీతం లూక్ మరియు ఫ్యాకల్టీ పాల్గొన్నారు. విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థినులు క్రమశిక్షణతో ఆద్యంతం కార్యక్రమాన్ని దిగ్విజయంగా జరుపుటలో తోడ్పడ్డారు.



---

❑ సిలువ రూపాన ఓ చెక్క,దానికి చున్నీలా ఓ వస్త్రం ఉన్న బొమ్మ పెట్టుకొనువారు ప్రకటించేది దేన్ని? వారు విశ్వాసులకు నేర్పేది ఏంటి? అట్టి వారు ఇతరులకు బోధింప సమర్ధులా?! *త్వరలో....*

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక



సంపుటి : 6 సంచిక : 1 & 2 2011 ఆగష్టు 16-31 & సెప్టెంబర్ 1-15

★ ★ ★

# పౌరుషం

లోకంలో ప్రతి వారికి తప్పక ఉండాల్సింది 'పౌరుషం'. పౌరుష మంటే ఎదుటి వారికి హానిచేసేది కాదు. లోకాన ఉదాత్తంగా పయనించేందుకు దోహదపడేది. అట్టి భావన కలిగున్న ప్రతి వారు జీవితంలో దిన దినానికి పురోభివృద్ధి చెందుతారు. ఎవరో ఏదో అన్నారని కృంగిపోయేట్లు చేసేవి నిరాశానిస్పృహలు. ఎదుటి వారి మాటలను బట్టి జీవితంలో కృంగిపోక, ఒకనాటికి వారినే ఆశ్చర్యచకితులను గావించే విధంగా జీవితాన్ని మలచేందుకే 'పౌరుషం' ఉపయోగపడాలి. ఆ పౌరుషమే తర్వాతి తరం వారికి స్ఫూర్తిదాయకమవాలి. ఎవరేమనుకుంటున్నా వెనక్కిలాగుతున్నట్లు అన్పించినా పట్టించుకోక గురియొద్ధకు చేరాలంటే ఉపయోగపడే వాటిలో 'పౌరుషం' ముఖ్యమైనది.నేను సాధించాలి, లోకాన నాకంటూ ఓ పేజీ ఉండక పోయినా పర్వాలేదు, కనీసం ఓ వాక్యమైనా ఉండాలన్న 'పౌరుషం' విలువైనది. అది ఊపిరాగిపోతున్నప్పుడు అదించబడిన ఆక్సిజన్‌లా పనిచేస్తుంది. మనిషిని ఎంతవరకైనా నడిపిస్తుంది. ఊహించినంతటివానిగా మారుస్తుంది. తద్వారా ఓ వాక్యమే కాదు గాని చరిత్రగా ఓ పుస్తకాన్నే వ్రాయిస్తుంది. మహానుభావులు, మహాత్ములు తదితర పేర్లతో ఈలోకాన పిలువబడుతున్న వారందరి జీవితాల్లోనూ అట్టి 'పౌరుషం' తప్పక కన్పడుతుంది. ఊరకనే ఎవరూ మహానుభావులు, మహాత్ములు కాలేరు. అలా కావాలంటే అదేమంత పెద్ద కష్టమూకాదు. జీవితంలో ప్రతి నిరసన, ఓటమి తదితర వ్యతిరేకతలనుంచే 'సాధించాలి' అన్న 'పౌరుషం' పుట్టాలి. అట్టివారికి ఈ లోకంలో అసాధ్యమైంది ఏదీలేదు. జీవితంలో తామనుకున్నచోటికి సునాయాసంగా చేరుతారు. అట్టి 'పౌరుషం' మనందరిలో ఉండి నిరంతర జీవిత పయణంలో దోహదపడాలని ఆకాంక్షిస్తున్న...

వై.కె.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్ధించుడి"



ప్రపంచంలో ఆత్మహత్యలు చేసుకున్నవారిలో

అత్యధిక శాతం వారు

# యవ్వనస్తులే!

## అందుక్కారణం...?!



- వై.ఎల్. రవిరాజు

**10 వ తరగతి ఫెయిల్ అయినందుకు యువతి ఆత్మహత్య. తల్లిదండ్రులు మందలించారని నొచ్చుకొని విధ్యార్ధి ఆత్మహత్య. ఉద్యోగం పోయిందని, అందరూ హేలన చేసారని, ర్యాగింగ్ చేసారని, ప్రియుడు దక్కలేదని, ప్రియురాళ్లకు వేరే వారితో పెళ్లి అయిందని ఇలా అనేక విధాలుగా ఆత్మహత్యలు చేసుకుంటున్న వారు అనేకులు. అందులోను యవ్వన దశలో ఉన్నవారే అత్యధికం.**

పై వార్తలే నేడు ప్రపంచమంతటా! ఇలా కొన్ని దశాబ్దాలుగా వింటున్నాం, చూస్తున్నాం. దీనికి అంతమెప్పుడో ఆ దేవునికే ఎరుక. జీవితం దేవుడిచ్చిన గొప్పవరం. అది నేడున్న వారిలో ఎందరు గుర్తిస్తున్నారు? చెప్పడానికి మాత్రమే ఇటువంటి సూక్తులు! పాటించుటకు మాత్రం దూరంగానే ఉంటుంటారు. అంతగొప్ప జీవితాన్ని ఛిన్నాభిన్నం చేసుకుంటుంటారు. జీవితంలో కొన్ని విషయాలకోసమే మొత్తం జీవితాన్ని ముగించుకొనుట అవివేకం. పిరికి వారే ఆత్మహత్యలకు పాల్పడతారని కొందరు వ్యక్తులు చెబుతుంటారు. కాని ధైర్యవంతులే ఆత్మహత్యలకు పాల్పడతారని నేనంటాను. పొరపడకండి సుమా! వివరణ ఇస్తాను చదవండి... మన శరీరాన్ని పరులు గాయపర్చినప్పుడు ఎంత భాధను అనుభవిస్తామో మనకు మనమే గాయపరచు కోనేటప్పుడు అంతకన్నా ఎక్కువ భాదకు గురవుతాం. చిన్న బ్లేడుతో మన శరీరంపై మనకు మనం గాయపర్చుకొనుటకు అసలు అగీకరించం. ఎందుకంటే రోజు అద్ధంలో అందచందాలను చూచుకొనే శరీరానికి ఏమైనాజరిగితే? ఆలోచించుటకే భయమేస్తుంది కదా! అంత ధైర్యం చేసి గాయపర్చుకొనే సత్తా ఉంటుందా? అటువంటప్పుడు మొత్తం దేహాన్నే విడుచుటకు ఇంకెంత ధైర్యం ఉండాలో ఒకసారి ఊహించండి. అంత ధైర్యాన్ని కూడగట్టుకొని ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పుడు చెప్పండి వారుధైర్యవంతులు కారా? వారు చనిపోవుటలో ధైర్యవంతులనిపించు కోవచ్చేమోగాని ...బ్రతుకుటలో మాత్రం పిరికివారే! బ్రతుకుటకు ధైర్యం చాలక చనిపోవుటకు ధైర్యం తెచ్చుకుంటున్నారు.ఆత్మహత్య పిరికి చర్య అని చెప్పేవారి దృష్టిలో వారికది నిజమే. నేను చెప్పేది 'సత్యము' సుమా! అసలు ఆత్మహత్యలు చేసుకొనుటకు గల కారణం ఏంటో ఒకసారి ఆలోచించగలిగితే... మనిషిలో ఉన్న మానసిక సంఘర్షణే అంటున్నారు శాస్త్రవేత్తలు. ఇది ముమ్మాటికి నిజం. మనిషి ఎంతందంగా ఉన్నా మనసు కూడా అంతకన్నా అందంగా, నిర్మలంగా, ఒత్తిడికి లోను కాకుండా ఉండాలి. లేకపోతే మానసిక సంఘర్షణల వల్ల వారికి వారే గాయపర్చుకోవడమో లేక ఎదుటివారిని గాయపర్చటమో జరుగుతుంది. అది కేవలం మనిషి ఆలోచనమీద ఆధారపడి ఉంటుంది. ఆత్మహత్యలు చేసుకుంటున్నవారు వారి కుటుంబీకుల గూర్చి, బంధువుల గూర్చి, అప్పటి వరకు వారు అనుభవించిన జీవితం గూర్చి, అనుభవించబోయే జీవితాన్ని గూర్చి గాని ఆలోచించనివారు. అవగాహనే లేనటువంటివారన్నది మనం సులువుగానే గ్రహించ గలం.ఎందుకంటే అప్పటి వరకు కని, పెంచిన తల్లిదండ్రులు వారు పంచిన ప్రేమాప్యాయతలు కూడా గుర్తురావా? అప్పటి వరకు తల్లిదండ్రులు వారిపై పెంచుకున్న ఆశలన్నీ నీరుగార్చేయడమేనా? అన్న ప్రశ్నలు మనలో ఉత్పన్నంగాక మానవు. ఇలా వారాలోచించక ఆత్మహత్యలకు పూనుకొనుట ఎంతో బాధాకరం. ఇలా జరుగుటకు గల కారణం కేవలం ప్రేమ లోపించుటయే. ఇది సత్యం. ముందు మనలను మనం ప్రేమించుకుంటే తరువాత మన ఎదుటివారితో ఆప్రేమను పంచుకోవచ్చు. అలా మన జీవితాలను మలచుకుంటే ఇటువంటివి జరగవు. దరిచేరవు. నేడు చాలామంది తొందరపాటు నిర్ణయాలు తీసుకోవడం వల్ల అనేక అనర్ధాలు జరుగుతున్నాయి. అలా తొందరపాటుతో ఎవరికి వారే నష్టపోనిరీతిన ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. మనమట్టి నిర్ణయాలు తీసుకుంటే అవి మనకు శ్రేయస్కరంగా పరిణమిస్తాయి. అట్టి నిర్ణయాలు దేవునివల్లే అయితే ఎంతో దీవెనకరం. ఇది నిజం. మనం దేవునియందు ఉంటే ఇటువంటివి జరుగవు. "ఉదాహరణకు యేసుక్రీస్తు దగ్గర ఉన్నంతవరకు ఇస్కరియోతు యూదా బాగానే ఉన్నాడు. ఆయనను విడనాడడం వల్ల చివరకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు". ఇప్పుడు చెప్పండి క్రైస్తవులుగా పిలువబడుతున్న వారిలో అనేకులు ఆత్మహత్యలకు లోనౌతున్నారు. అంటే వారు దేవునిని విడిచారా? ఒకసారి మీరే ఆలోచించండి. విడిచిన వారే ఆత్మహ్యాతలు చేసుకుంటారు. దేవునికి యూదాలాగా ద్రోహం తలపెట్టినవారే ఇటువంటి నీచచర్యలకు పాల్పడతారు. ఆలోచించండి. దేవుని విడుచుట ఎవరికీ శ్రేయస్కరం కాదన్నది ఎల్లవేళలా గుర్తుంచుకోండి!

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

వై.కనకరాజు, వై.ఎల్. రవిరాజులు వ్రాస్తున్న ప్రతి వివరణ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

**CHRISTAVANAADU** ON LINE A/C
Current Account No. : **13 96 111 00 00 00 52**
**Andhra Bank,** Adarsh Nagar Branch, Visakha-530 040.

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹ **200**/-. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం భాధ్యత వహించలేం. చందాలు ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకోండి. వెంటనే ఈ దిగువ నంబర్లకు తెలియజేయండి. మీరలా చేయుట వల్ల మోసగాళ్లను అరికట్టవచ్చు. -ఎడిటర్.

**ఫోన్స్: 9490266640, 9346960601.**

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకోండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్: వై.ఎల్. రవిరాజు





# దేవుడు పైనుంచి చూస్తున్నాడా? పాస్టర్లు ప్రార్థించాలా?



ఎలక్షన్లకు ముందు తప్ప మరెప్పుడూ గుర్తుకురాని పాస్టర్లు అందరూ ప్రార్థించాలట! వైయస్ జగన్ గురించి ప్రార్థించాలని ఆయన పార్టీవారు విజ్ఞాపన చేస్తున్నారు. కష్టాలొస్తేనే గాని దేవుడు గుర్తుకురాడా? పాస్టర్లు గుర్తుకురారా? అంటూ అనేకరకాలుగా చర్చలు పాస్టర్లు, విశ్వాసుల్లో జరుగుతున్నాయి.. ప్రశ్నిస్తున్నారు. దీనికి జగన్ కుటుంబీకులెలా స్పందిస్తారో చూడాలి. అంతకుముందే వారు దేవుని దగ్గర తమ విషయాలను గురించి చెప్పుకోవాలన్నదే ముఖ్యమంటున్నారు బైబిల్లోగల దేవుని మనసెరిగినవారు. వాక్యజ్ఞానంలేని వారు సలహాలిచ్చినా, వెంటున్నా లాభంలేదంటున్నారు. దేవుడిచ్చింది దేవునికై వాడాలి. దైవచిత్తాను సారంగా అనేకులకొరకు వెచ్చించాలన్నదే బైబిల్లోగల దేవుని మనసెరిగిన వారి వివరణ. ఈ విషయాన్ని వైయస్ కుటుంబీకులు ఎంత వేగంగా గుర్తిస్తే అంత మంచి వారికి జరుగుతుందని అంటున్నారు. ఒకరిని హెచ్చించిన దేవుడే పడద్రోయ సమర్థుడనీ గుర్తించాలన్న బైబిలు మాటను క్రైస్తవులందరూ గుర్తుంచుకోవాలి. దాన్నిబట్టి ఈ లోకాన ఉన్నంతసేపూ దేవునియెడల భయభక్తులు కలిగి ప్రతి క్రైస్తవ కుటుంబము జీవించాలన్నదే వారి హితవు. 'క్రైస్తవనాడు' కూడా తొలినాళ్లనుంచీ ప్రచురిస్తున్నదిదేనన్నది పాఠకులకెరుకే. క్రైస్తవ కుటుంబాలేవైనా ఈలోకాన ఆనందాతిశయాలతో, సుఖసంతోషాలతో జీవించాలి. అప్పుడే మన ద్వారా దేవునికి మహిమ. దాన్నిబట్టే మరనేకులు దేవునియందు విశ్వాసముంచుతారు. దేవునికిష్టమైనదిదే. అందుకు భిన్నంగానున్న ఎవ్వరైనా దైవోగ్రతకు గురౌతారన్నది బైబిలు బయల్పరచే సత్యదేవుని 'మనస్సు'. అట్టివారికోసం ఎవరు ప్రార్థించినా.. 'లోకాన' వారెంతటి దైవసేవకులుగా, సహకారులుగా గుర్తించబడినా.. వారి ప్రార్థన దేవుడు వినరు.

**ఇది లేఖనసత్యం. అందరూ 'గ్రహించి' ఆచరించుట అవశ్యం**

పరలోక దేవునిచే గుర్తించ బడినవారు 'లోకాన' చిన్నవారైనా దేవుని ఆత్మ ద్వారా ఘనకార్యాలు చేయగలరు. ఎందుకంటే..వారు యేసుక్రీస్తువారు. వారి యేసు దేవుని వారు. అట్టి దేవుని వారముగా క్రీస్తు నంగీకరించి క్రైస్తవులమైన మనందరం ఉన్నందుకు 'దేవునికి స్తోత్రము'.



I PRAISE GOD FOR THE SERVICE RENDERED BY 'CHRISTAVANAADU' IN AND AROUND ANDHRA PRADESH FOR LORDS GLORY. I AM DELIGHTED TO EXTEND MY WARM GREETING ON THE OCCASION OF ENTERING 6th YEAR OF 'CHRISTAVANAADU'. LET THE GRACE OF OUR LORD JESUS CHRIST BE WITH YOU THROUGH ALL THE DAYS OF YOUR LIFE.

**- REV.G.SOLOMON RAJU.**
(SHALOM CHURCH),VPF VICE PRESIDENT, PRAYER FOR ISRAEL (P.F.I) SECRETARY.

# నేటికి స్వాతంత్ర్యం రాని క్రైస్తవ్యం

## ఆల్ క్రిస్టియన్ రైట్సు క్రైస్తవ్యానికి ఏమి చేస్తుంది? ఎలా చేస్తుంది?



పాస్టర్ కె. సుందర్ రాజు

1. మొట్టమొదటిగా ఆధ్యాత్మికముగా నిరుపేద సేవకులను బలపరుస్తుంది. వారి నిమిత్తం ప్రార్థనా సహాయం అందిస్తుంది.

2. మారుమూల గ్రామాల నుండి పట్టణ ప్రజల వరకు బేధము లేకుండా పని చేస్తుంది, సహకరిస్తుంది.

3. ప్రతి గ్రామములో చర్చి నిర్మాణమును చేపడుతుంది. సమాధుల స్థలమును ఏర్పాటు చేస్తుంది.

4 సువార్తకుల, సంఘకాపర్ల నిమిత్తం ప్రతి సహకారమును అందించే ప్రయత్నం చేస్తుంది.

5. అందరినీ కలుపుకుపోతుంది. అందరితో కలిసి పనిచేస్తుంది.

6. ఏ సంఘమును గానీ, ఏ అసోసియేషన్‌ను గానీ వేరుచేయక సమాధానంగా వుంటుంది.

7. ప్రాముఖ్యంగా అందరి ఐక్యత కొరకు పాటు పడుతుంది. ఐక్యమును అధికంగా కోరుకుంటుంది.

8. ఆర్థికపరంగా నిరుపేద సేవకులకు వస్తురూపేణా తగిన సమయములో సహాయం చేస్తుంది.

9. గవర్నమెంటు నుండి వచ్చు రాయితీలు అందని ప్రాంతాన్ని ఎంక్వయిరీ చేసి వారికి అందేట్లు చేస్తుంది.

10. సంస్థలు, స్వచ్ఛంద సేవా సంస్థలు అని బేధాలను చూపక అన్ని సమస్యల్లోను సహకరిస్తుంది.

11. క్రైస్తవ ఆస్తులను ఎవరు అపహరించాలని చూసినా వారిపై కఠిన చర్యలు తీసుకొంటుంది.

12. లావాదేవీలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తుంది.

13. నిరుపేదలైన క్రైస్తవ అవివాహితులకు కొంత ఆర్థిక సహాయము చేస్తూ, క్రైస్తవ వివాహాలను ప్రోత్సహిస్తుంది.

14. గవర్నమెంటు డి.కె.టి. స్థలాలు మీ ప్రాంతములోవున్న ఎడల మీ ప్రయోజనార్థం మీకు ఇప్పించడానికి ప్రయత్నిస్తుంది.

15. మీ ప్రతి అవసరాలను ఎంక్వయిరీ చేసి ఏమి చేయదగినవో విచారించి చేయడానికి సత్యాగ్రహ కమిటీలను మీకప్పగిస్తుంది.

16. అవసరమైన స్థలాలలో నూతనంగా దేవుని సేవ ప్రారంభం కొరకు శంకుస్థాపన చేస్తుంది.

17. నిరుద్యోగ సమస్యకు తగిన రీతిలో స్పందించి అటు గవర్నమెంటులో గాని, ప్రవేయ సంస్థలలో గాని మీకు తగిన సహకారమందిస్తుంది.

18. మిమ్ములను, మీ తలాంతులను నూతన స్థలాలకు పరిచయము చేసి బలపరుస్తుంది.

19. ప్రార్థనా గుంపులను ప్రోత్సహిస్తుంది.

20. సువార్త సభలను నిర్వహిస్తుంది. సువార్త అందని ప్రాంతాలకు సువార్త ప్రకటిస్తుంది.

21. ఉచిత రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి ఆపదలో కొందరిని ఆదుకుంటుంది. ఆల్ క్రిస్టియన్ రైట్స్ ఆలిండియా ఏ.పి. నుండి ప్రారంభించబడి క్రైస్తవ్యము ప్రతి రాష్ట్రములో నెరవేర్చుకొనే ప్రధాన అంశములు గత కాలములో క్రైస్తవులకు అందని రాయితీలు పొందుకోవలసిన న్యాయ పరమైన నిధులు వాటి కొరకైన ప్రణాళిక ఆల్ క్రిస్టియన్ రైట్సు సత్యాగ్రహ కమిటీలు చేసిన అన్వేషణ ఇది.

1. బి.బి.సి. లకు యస్.సి. హోదా సుదీర్ఘ ప్రయత్నము నెరవేర్చుటకు సత్యాగ్రహ కమిటీల ఆధ్యాత్మిక పోరాటము.

2. ఆంధ్ర రాష్ట్రములో ప్రతి పట్టణములో 5 ఎకరముల సమాధులకు స్థలము కేటాయించుట. చర్చి వున్న ప్రతి గ్రామానికి 1 ఎకరము చొప్పున భూ కేటాయింపులు.

3. ప్రస్తుతం జారీ చేసిన జీ.ఓ. 746,747 ఎత్తివేయుట.

4. ముస్లిములతో కలుపుతున్న మైనారిటీ బడ్జెటు నుండి వేరు చేసి నేరుగా క్రైస్తవులకు వర్తింపచేయుట.

5.క్రైస్తవ భక్తులకు 23 జిల్లాలలో జిల్లాకు 1 చొప్పున నామినేటెడ్ పోస్టులు ప్రత్యేకంగా కేటాయించుట.

6.ప్రతి జిల్లాలో ఐ.పి.యస్. స్థాయి అధికారుల ద్వారా సువార్తికులకు, చర్చి పాస్టర్లకు భద్రత కల్పించుట క్రైస్తవ ఆలయాలకు భద్రత కల్పించుట.

7.సప్తగిరి దూరదర్శన్ చానల్‌లో ప్రతి దినం కొన్ని గంటల సమయం క్రైస్తవ భక్తి సందేశాలకు, కార్యక్రమాలకు అవకాశం కల్పించుట.

8.సువార్తికులు ప్రతి గ్రామములో ప్రభుత్వ నిధులతో చర్చి నిర్మాణము చేపట్టుటకు అనుమతించటం.

9.క్రైస్తవ సంగీత కళాకారులను ప్రోత్సహిస్తూ నెలసరి వేతనాలు, వృద్ధ సంగీత కళాకారులకు ఫించన్లు కేటాయించటం.

10.ప్రతి పట్టణములో క్రైస్తవ సువార్త మహోత్సవాలు జరుపుకొనేందుకు ప్రేయర్ మీటింగు గ్రౌండులకు స్థలకేటాయింపు.

11.ప్రతి మునిసిపాలిటీ పరిధిలో క్రైస్తవులకు కౌన్సిలర్లుగా, ఛైర్ పర్సన్‌గా సీట్లు కేటాయింపు.

12.సంవత్సరములో జరుగు క్రిస్మస్ మరియు ఈస్టర్‌లాంటి పండుగలు ప్రభుత్వం ప్రారంభించుట.

'క్రైస్తవనాడు' ఉప కార్యాలయాలు :

★ సమాధానమును, పరస్పర క్షేమాభివృద్ధిని కలుగజేయు వాటినే ఆసక్తితో అనుసరింతము

| హైద్రాబాద్ | తూర్పు గోదావరి | శ్రీకాకుళం | |
|---|---|---|---|
| ఎమ్.ఐ.జి. 4773, ఫేజ్-2 బిహెచ్ఇఎల్, విద్యుత్ నగర్, రామచంద్రాపురం, హైద్రాబాద్ - 32. సీనియర్ పాస్టర్ నోబుల్ నిర్మల్ కుమార్ | 7-5-1/3. బలుసుల పేట, అల్లూరి పార్కు ఎదురుగా, సామర్లకోట-533 440 బ్రదర్ ఎస్. సత్తిబాబు 9290502192 | చిలకపాలెం జంక్షన్ , రాజాంరోడ్డు, ఎచ్చెర్ల మండలం, శ్రీకాకుళం జిల్లా. బ్రదర్ నిత్యానందం 9397962133 బ్రదర్ ఆనందరావు 9959487500 | మరిన్ని వివరాలకు ఎడిటర్‌ను సంప్రదించండి. మీ ఉత్తరాలను, రచనలను ప్రధాన కార్యాలయానికి మాత్రమే పంపగలరు. - ఎడిటర్. |

మరిన్ని వివరములకు సంప్రదించండి

ప్రధాన కార్యాలయము : 208, రమ్య రెసిడెన్సీ, అంబేద్కర్ నగర్, ఆరిలోవ, విశాఖ - 530 040. ఫోన్స్ : 0891-2526423, 9490266640, 9346960601



**Shalom greeting in the name of Jesus Christ.**

By the grace of God His using Bro. Y. Kanaka Raju through 'Christavanaadu' Newspaper last 5 years. Now entering 6th year by His grace. May God continually bless 'Christavanaadu' Family.

**BISHOP M. MOHANA RAO**
CHRIST CARE & CURE MINISTRIES
TAGARAPU VALASA, VISAKHA DIST.

ప్రభువు నందు ప్రియమైన 'క్రైస్తవనాడు' పేపరు 5 సం॥లు పూర్తిచేసుకొని 6వ సం॥లో ప్రవేశించడం చాలా సంతోషం. అనేకవిధాలుగా చక్కని రచనలు 'క్రైస్తవనాడు' ద్వారా ఎడిటర్ బ్రదర్ కనకరాజు క్రైస్తవులకు అందిస్తున్నారు. ప్రభువు ఈ పేపరుకు కావలసిన అన్ని వనరులు మరింత సమకూర్చాలని ప్రార్థనా పూర్వకంగా కోరుచున్నాను. రాబోవు దినాలలో మరింత అభివృద్ధి పొందాలని ఆశిస్తున్నాను.

SENIOR BAPTIST PASTOR
**NOBLE NIRMAL KUMAR**
B.H.E.L. HYDERABAD




6 వ సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తనవాడు'కు

శు
భా
కాం
క్ష
లు



దేవునికి స్తోత్రం. క్రైస్తవనాడు పాఠకులకు యేసు క్రీస్తు నామములో శుభములు. క్రైస్తవనాడు 6వ వార్షికోత్సవం జరుపుకుంటున్న శుభసందర్భంలో ఎడిటర్ వై.కనకరాజు గారికి, వారి కుటుంబసభ్యులకు మా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. దేవుని కృప వారికి, వారి కుటుంబానికి, పత్రికకు తోడైఉండి నడిపిస్తు న్నందుకై దేవునికి వందనాలు చెల్లిస్తున్నాము. గత సంవత్సరం మా మామయ్యగారు దైవజనులు ఆచార్య ఆరార్కే మూర్తిగారు "క్రైస్తవనాడు" 5వ వార్షికోత్సవ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసి, ఎడిటర్ గారి కోసం ప్రార్ధన చేసారు. "క్రైస్తవనాడు" నిజాలను నిర్భయంగా వెల్లడించే క్రైస్తవ ఆధ్యాత్మిక, సామాజిక పత్రిక అనీ భవిష్యత్తులో ఎంతో అభివృద్ధిని సాధిస్తుందని అనేవారు. ఎడిటర్ వై.కనకరాజు గారు మా గృహాన్ని దర్శించినప్పుడు కూడా మామయ్యగారు వారిని ఎంత గానో ప్రోత్సహించారు. మామయ్య గారు మామధ్య లేకపోయినా ఆయన మాటలు నిలిచే ఉన్నాయి. అవి ఫలిస్తాయికూడా. నాకు ఆ నమ్మకం ఉంది. "నమ్ముట నీ వలననైతే నమ్మువారికి సమస్తము సాధ్యమే" అని బైబిల్ చెప్పే మాటను అక్షరాల అందరం పాటిద్దాం..ఆమెన్

*- శ్రీమతి గిరిజ పృథ్వీరాజ్ దంపతులు, హైద్రాబాద్*



Mr.Y.Kanakaraju, Editor of 'CHRISTAVANAADU' is known to me for the last 5years. The service he is rendering to this paper is an excellent effort to enlighten the minds of all religious of people that Christ is the real God, saviour of the world. I wish him good luck.

SENIOR LUTHARAN PASTOR
**K. JOHN DEVA DOSS**
KUKKAT PALLI, HYDERABAD

## 'రక్షణ టి.వి'
## అసలైన ప్రశ్న-సిసలైన జవాబు
# 'అల్లెలూయ' అంటే?!

'అల్లెలూయ'అను పదం ఎక్కడుంది? అన్న ప్రశ్న మంచి ప్రశ్నట! ఇది రక్షణ టి.విలో బోధకులైన విజయ భుషణమే గాక టి.వి డైరెక్టర్ జక్కుల బెన్‌హన్ కూడా అన్నారు. ఆ పదమెక్కడుందో చెప్పలేక పోయారు. మంచి ప్రశ్నంటూ జవాబు చెప్పలేక పోవుట కడుశోచనీయం. అనేక చోట్ల ఉందని అంటూ బైబిలు వెతుకుతూ ప్రకటన గ్రంథంలో ఉండొచ్చన్న విధంగా మాట్లాడారు.

ప్రభువునందు ప్రియులకు! ఇంతకూ అలాంటి పదాలు ఎక్కడున్నాయో ఎరుగుట మేలా?వాటి అర్థాలు చెప్పి ఆచరించమని ఖండితంగా చెప్పుట మంచిదా? ఆలోచించండి. 'అల్లెలూయ' 'ప్రైజ్‌ది లార్డ్' అను పదాలను గురించి అంతకు ముందే మాట్లాడుతూ వాటికి అర్థం 'దేవునికి స్తుతులు' అని వివరించారు. అంటే ఆ పదాలు వల్లె వేస్తున్నవారు 'దేవునికి' స్తుతులు చెల్లిస్తున్నారన్న విధాన వివరించారు. ఇదా చాలా తప్పు. లేఖనంలో అర్థం అలా లేదు. అల్లెలూయ అను పదం ప్రకటన గ్రంథంలో 19వ అధ్యాయం మొదటి వచనాల్లోనే చూడగలం. దానర్థాన్ని కూడా అక్కడే చూడగలం. 'ప్రభువుని స్తుతించుడి' అని అల్లెలూయాకు అర్థం. 'అల్లెలూయ' అంటే ప్రభువుకు స్తుతులు అనిగాని 'ప్రభువుకు స్తోత్రము' అనిగాని బైబిల్లో లేదు. 'ప్రభువుని స్తుతించమని' అల్లెలూయాకు అర్థం. అంటే మీకు ఎవరైనా అల్లెలూయ అని చెప్పారంటే దానర్థం మీరు 'ప్రభువుని స్తుతించుడి' అని చెబుతున్నట్లు. అందుకు ప్రతిగా మీరుకూడా 'అల్లెలూయ' అని వారికి చెబితే మీరే వారిని ప్రభువుని స్తుతించమని చెబుతున్నారన్నమాట. ఇలా ఎదుటి వారు మిమ్మల్ని స్తుతించమంటే మీరేమో వారినే స్తుతించమని చెబితే తుదకు ప్రభువుని స్తుతించేదెవరు? ఆలోచించాలి. ఇలా ఒకరికొకరు తమకు అంత తీరిక లేనట్లు ప్రభువుని స్తుతించమంటూ ఎదుటి వారికి ఆ బాధ్యత అప్పగించుట చాలా బాధాకరం. 'అల్లెలూయ' లాగే 'ప్రైజ్ ది లార్డ్' అన్న పదానికి సంబంధించి అనేకులు అదే పొరబాటు చేస్తున్నారు.

ఇంకొందరైతే అదెదో హలోహలో అని పలకరించుకొను పదాల్లా వాటిని ఎక్కడ పడితే అక్కడ, ఎలా పడితే అలా వాడుతున్నారు. ఇది కడుశోచనీయం, దౌర్భాగ్యం కూడా. దేవుని స్తుతించమని చెప్పుట ఎదో ఆటవిడుపులా, అలవాటులా యాంత్రికంగా పలుకుట వారికి మంచి చేయదు. దేవుని యందు భయభక్తులున్న వారు ఆ పదాలను అలా పలుకలేరు. అయితే వాటిని పలుకుట తప్పా? ఎన్నటెన్నటికి కాదు. ఆ పదాలు ఎదుటి వారితో పలికేటప్పుడు హృదయపూర్వకంగా మనసార పలకాలి. దేవుడు స్తుతించమని చెప్పుటలో మన భయభక్తులు, వినయ విధేయతలు ఎదుటి వారికి స్పష్టంగా కన్పడాలి. దానికి వారు 'దేవునికి స్తోత్రము' అని చెప్పుట సరియైన పద్ధతి. ఉదాహరణకు... మీరు నాతో 'ప్రైజ్ ది లార్డ్' అన్నా 'అల్లెలూయ' అన్నా నేను వెంటనే 'దేవునికి స్తోత్రమని' చెబుతాను. అదీ హృదయపూర్వకంగా, మనసార. బైబిల్లో గల కొన్ని పదాలెక్కడున్నాయని అడిగి తెలుసు కొనుట ఎంత మేలుచేస్తుందో వాటికి గల అర్థాలు తెలుసుకొని దాన్ని ఆచరణలో చూపితే అంతకు మించి మేలు పొందుట తథ్యం. ఇది లేఖనసత్యం. గ్రహించుట అందరికీ అవసరం. -బ్రదర్ వైకెయార్



బ్రదర్ **జోసఫ్ అబ్దుల్**
డైరెక్టర్
గ్రేస్ హెల్ప్ లైన్ మిషన్
విశాఖపట్నం

6 వ సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తనవాడు'కు

**శు
భా
కాం
క్ష
లు**

Mr & Mrs
**M. Devadas Sarojini**
&
**Family**
Atchutapuram
Visakhapatnam



Mr & Mrs
**Y. Babu Rao Krupavathi**
&
**Family**
Muralinagar,
Visakhapatnam





5సంవత్సరములు పూర్తి చేసుకొని 6వ సంవత్సరములో అడుగిడిన మన 'క్రైస్తవనాడు' క్రీస్తు ఆశీర్వాదములతో ఇంకా ఉన్నతస్థానం అధిరోహించాలని కాంక్షిస్తూ...

బ్రదర్ వై.రామ్మోహనరావు
ఎం.వి.పి., విశాఖ

మరిన్ని శుభాకాంక్షలు తదుపరి సంచికల్లో...




### ఆగస్టు 19

క్రీ.శ. 1960లో 'స్ఫుత్నిక్ స్పేస్ ప్రోగ్రాం'లో భాగంగా సోవియట్ రష్యా స్ఫుత్నిక్ - 5 కృత్రిమ ఉపగ్రహాన్ని ప్రయోగించింది. బెల్కా, స్ట్రేల్కా అనే రెండు కుక్కలనూ మరో రెండు పిల్లుల్నీ 40 ఎలుకల్నీ వివిధ రకాల మొక్కలనూ అందులో పంపడం విశేషం. ఒకరోజు తర్వాత స్ఫుత్నిక్ - 5 సురక్షితంగా భూమ్మీదికి తిరిగొచ్చింది. అంతరిక్షంలోకి వెళ్లి వెనక్కొచ్చిన తొలి జీవాలవి.

### ఆగస్టు 20

క్రీ.శ. 636లో బైజాంటీన్ సామ్రాజ్యంలోని సిరియా, పాలస్తీనాలపై ముస్లిం సేనల విజయం. అరబ్ప్రాంతాలకు ఆవల ముస్లింలు సాధించిన ఈ తొలి ఘనవిజయం ఆ మత వ్యాప్తికి నాంది పలికింది. చరిత్రలో జరిగిన అతిముఖ్యమైన యుద్ధాల్లో ఒకటిగా ఈ 'బ్యాటిల్ ఆఫ్ యార్ముక్' పేరొందింది.

క్రీ.శ. 1000లో సెయింట్ స్టీఫెన్ - 1 హంగరీ సామ్రాజ్యాన్ని స్థాపించాడు.

క్రీ.శ. 1975లో అంగారకుడిపై పరిశోధనల కోసం రూపొందించిన 'వైకింగ్ -1' వ్యోమనౌకను నాసా ప్రయోగించింది.

### ఆగస్టు 21

క్రీ.శ. 1911 ఫ్రాన్సులోని లూవెర్ మ్యూజియం నుంచి మోనాలిసా చిత్రపటం దొంగతనానికి గురైంది. వాల్ఫియెర్నో అనే వ్యాపారవేత్త కోసం మ్యూజియం ఉద్యోగి పెరూగ్గియా ఈ పనికి పాల్పడ్డాడు. మోనాలిసా మాయమయ్యిందన్న వార్త నేపథ్యంలో దానికి నకిలీలలను తయారు చేసి ప్రపంచమంతా అమ్మి సొమ్ముచేసుకోవాలన్నది వాల్ఫియెర్నో ఎత్తు. కానీ దొంగతనం జరిగిన తర్వాత పెరూగ్గియానో పట్టించుకోలేదు అతడు. ఏంచేయాలో తెలీక రెండేళ్లపాటు భయం భయంగా గడిపిన పెరూగ్గియా ఇక ఓపిక పట్టలేక ఇటలీలో ఆ చిత్రపటాన్ని అమ్ముతూ దొరికిపోయాడు. మళ్లీ అది లూవెర్కు చేరింది.

### ఆగస్టు 22

క్రీ.శ. 1639లో బ్రిటిష్ ఈస్ట్ఇండియా కంపెనీ వారు మొట్టమొదటిసారి చెన్నై గడ్డపై కాలుపెట్టారు.

క్రీ.శ. 1989లో నెప్ట్యూన్ గ్రహం చుట్టూ ఉన్న వలయాలను తొలిసారి కనుగొన్నారు. 22

### ఆగస్టు 23

క్రీ.శ. 1617లో ట్రాఫిక్ని క్రమబద్ధీకరించేందుకు లండన్లో వన్ - వే విధానాన్ని ప్రవేశపెట్టారు. చరిత్రలో అది తొలి వన్ - వే.

క్రీ.శ. 1833 బ్రిటిష్ పాలనలో ఉన్న ప్రాంతాలన్నిటా బానిసత్వాన్ని నిషేధించారు.

### ఆగస్టు 24

క్రీ.శ. 1456 లో బైబిల్ తొలి అచ్చుప్రతి ప్రచురణ పూర్తయింది. అది గుటెన్బర్గ్ బైబిల్గా పేరొందింది.

క్రీ.శ. 1600 లో ఈస్టిండియా కంపెనీ తొలి వ్యాపార నౌక 'హెక్టర్' సూరత్ రేవుపట్టణానికి చేరుకుంది.

### ఆగస్టు 25

క్రీ.శ.1609 లో తాను రూపిందించిన టెలిస్కోపును గెలీలియో గెలీలీ వెనిస్ నగర అధికారులకు ప్రదర్శించాడు.

క్రీ.శ. 1948లో 'జనగణమన'ను జాతీయగీతంగా పరిగణించాలని ప్రధాని జవహర్లాల్నెహ్రూ ప్రతిపాదించారు. 1950, జనవరి 24న ఆ ప్రతిపాదన చట్టరూపంలో అమల్లోకి వచ్చింది.

## 'క్రైస్తవనాడు'కు శుభాభినందనలు


పాస్టర్ కె. సుందర్ రాజు

ప్రైజ్ ద లార్డ్!

**బ్రదర్ కనకరాజుకి వారి జతపనివారికి శుభాభివందనములు.**

కడవరి దినాల్లో క్రైస్తవపత్రికలు అనేక వ్యాపారాత్మక ధోరణిని కన్పరుస్తున్నాయి. ప్రస్తుత కాలమందు నాలాంటి దైవజనులకు, ప్రభువే ఏర్పరచుకున్న దేవుని పరిశుద్ధ జనాంగములకు 'క్రైస్తవనాడు' అనే ఈ చిన్న పత్రిక 'గొప్ప' సంగతులను ప్రజలముందుకు తీసుకువచ్చుటలో ముందుకెళ్తుండుట మనకు తెలిసిన సంగతే. ఇది పొగడ్తకాదు, ప్రోత్సాహమూకాదు, యదార్థము. ఒకనాడు మా గృహానికి వచ్చింది 'క్రైస్తవనాడు'. మొదట్లో హైద్రాబాద్లో చూచి చదివాను. ఎంతటి బోధకులైనా, ఎంత కృప కలిగిన వార్తైనా, వారిలోనున్న తలాంతులను ప్రస్ఫుట పరుస్తూ ఆ సేవాపరిచర్యల్లోనున్న బలహీనతలను సహితం వెలికితీసి హెచ్చరిస్తూ సరిజేయప్రయత్నిస్తున్న పేపరు 'క్రైస్తవనాడు'. ఈ చిన్న పత్రిక 6 కాదు గాని 16 సంవత్సరములకు ముందే ఉండి ఉంటే నాకు నాతోటి వారికి ఇంకెంతో మేలు జరిగి ఉండేదన్న భావన నాది. నా మట్టుకైతే అభినందనీయమనే పదం వాడి నిశ్శబ్ధంగా ఉండేకంటే, ఆశీర్వాదకరంగా దేవుడు 'క్రైస్తవనాడు' ను ముందుకు తీసుకెళ్లాలని తీర్మాణం తీసుకోని ప్రార్థిస్తున్నాను. క్రియారూపకంగా సహకరించేందుకు నావంతు ప్రయత్నం చేస్తానని మాటిస్తున్నాను. ప్రభువు ఆశీస్సులతో మరింతగా ఈ పేపరు వర్ధిల్లాలని ఎడిటర్ను, పరిచారకులను ఆశీర్వదిస్తూ.. అభినందిస్తూ.. దేవుని ప్రార్థిస్తున్నాను...దైవాశీస్సులు.

– ఆల్ క్రిస్టియన్రైట్స్ వ్యవస్థాపకులు.. పాస్టర్ కె.సుందర్రాజు.

నమ్మకమైనవానికి మెండైన దీవెనలు కలుగును - బైబిలు

6వ సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు హృదయపూర్వక శుభాకాంక్షలు

రెమా బాలాజీ క్లాత్ షాప్

కణితి రోడ్డు, గాజువాక

6వ సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు హృదయపూర్వక శుభాకాంక్షలు

రెవ.ఎస్. విక్టర్ ఐజక్

జీజస్ ది సేవియర్ బాప్టిస్ట్ చర్చి,

విజయనగరం

*"Christavanaadu" Branch offices :*

★ ...let us pursue the things which make for peace and the things by which on may edify another.

| Hydrabad | East Godavari | Srikakulam | Medak |
|---|---|---|---|
| M.I.G. 4773, Phase - 2, **BHEL**, Vidyuth Nagar, Ramachandrapuram, HYD - 32 | 7-5-1/3, Balusula peta, Opp. Alluri Park street, **Samalkot** - 533 440. | **Chilakapalem Jn**. Rajam Road, Etcherla Mandal, Sklm - 532 402 | 2-1-49, Opp. Bombay Talkies, **Sadasiv Pet**, Medak Dist. |
| Senior Paster **Noble Nirmal Kumar** | **Bro. N. Satti Babu** 9290502192 | **Bro. Nityanandam** : 9397962133 **Bro.Ananda Rao** : 9959487500 | **Bro. A. Prem Kumar** : 9490522333 **Past. G. David** : 9704953008 |

For any quires please contact

Head Office : **208, Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040.** Ph : **0891-2526423, 9490266640, 9346960601**

## మీరు విన్న సంగతులే కావొచ్చు.. ఇప్పుడు మీకవి క్రొత్తగా అన్పిస్తాయి!?

# సర్వసత్యము సులువుగా...

## మీరు తీర్పు తీర్చండి! నమ్మట్లేదా? అయితే చదవండి.

**★ మీరు తీర్పు తీర్చకుడి, అప్పుడు మిమ్మును గూర్చి తీర్పు తీర్చబడదు.**

పై వాక్యాన్నిబట్టి మనలో అత్యధికులు మీరు తీర్పు తీరుస్తున్నారేంటి? తీర్పు తీర్చకూడదు గదా! అని అనేకసార్లు అనేకమందిని ప్రశ్నిస్తుంటారు. అలా తీర్పుతీర్చు అధికారం మీకు లేదండీ అంటూ దేవుడే తీర్పుతీరుస్తారంటారు. అట్టివారందరూ బైబిల్లో దేవుడు వ్రాయించిన వాటిని సరిగా విభజించి చదవనివారే. గ్రహింపనివారే. పై వాక్యంలో గల దేవుని చిత్తమేంటి? ఓసారి చూద్దాం... రండి! తీర్పు తీర్చవద్దన్నారు. ఇది ఇప్పటి వరకు అత్యధికులకు అర్థమైన సంగతి. సరే, ఒకవేళ తీర్పు తీరిస్తే?! మనకూ తీర్పుతీర్చ బడుతుందన్నదే ఆ వాక్యం భావం. యేసు, వాక్యాన్ని అందున్న భావాన్ని గ్రహించమన్నారన్నది గమనార్హం. మరింత లోతుకెళ్దాం... నేను నా స్నేహితుని ఓ తప్పు విషయంలో మందలించాననుకోండి. అది శరీర ప్రకారంగానైనా, దైవికంగానైనా ఉండొచ్చు. బ్రదర్ మీరలా తీర్పుతీర్చకండి అంటూ చాలామంది చాలాసార్లు నాతోను అన్నారు. తీర్పుతీర్చే అధికారం మీకెక్కడిది? అని పైవాక్యాన్ని బట్టి నన్ను కూడా ప్రశ్నించారు. అయితే, వాక్యమేమంటోంది? నేను ఏ విషయంలో తీర్పుతీర్చే విధంగా మాట్లాడానో ఆ విధంగానే నా యెడలా తీర్పుంటుందని అంటుంది. ఉదాహరణకు ఒంటరిగా స్త్రీలు ఉన్నప్పుడు వారింటికి నేనెప్పుడూవెళ్లను. వెళ్లినా నా భార్య నాతోబాటే ఉంటుంది. స్త్రీలు ఇంటిలో ఒంటరిగానున్నప్పుడు వెళ్తే? పరిసరాల్లోనున్న వారికి అనేక అనుమానాలొస్తాయి. అపోహలొస్తాయి. ఇది సేవకులకే కాదుగాని విశ్వాసులకూ తగదు. దేవుని సేవకు ఆటంకంగా మారి తుదకు ఆయా ప్రాంతాల్లో దేవుని నామానికే దూషణకలుగుతుంది. మనలో ఎవరైనా నా వలే ప్రవర్తించువారు అందుకు విరుద్ధంగా ఒంటరిగా స్త్రీల ఇంటికి వెళ్లేవారిని అలా వెళ్లకండి బ్రదర్ అని చెప్పవచ్చు. అలా తీర్పుతీర్చుటవల్ల ఆ విషయమై మనకూ తీర్పుతీర్చబడుతుందన్నదే వాక్య భావం. ఆ భావాన్ని బట్టి దేవుడు నావంటివారికి తీర్పు తీరుస్తారు. ఎందుకంటే మీకు తీర్పుతీర్చబడుతుందని వాక్యంలో ఉంది కాబట్టి. దాన్నిబట్టి దేవుడు తీర్పుతీర్చినా నాబోటివారికెట్టి శిక్షా ఉండదు. అందుక్కారణం తీర్పుతీర్చు మేము స్త్రీలు ఒంటరిగానున్నప్పుడు వెళ్లంగాబట్టి.

టూకీగా చెప్పాలంటే మనము ఏ విషయంలోనైతే వాక్యాన్ని ఆచరిస్తామో ఆ విషయంలో వాక్యాన్ని అతిక్రమించు వారికి తీర్పుతీర్చగలమని గుర్తించండి. అట్టి అధికారం దేవుడే పై వాక్యం ద్వారా మనకిచ్చారన్నదీ గుర్తించండి. కాబట్టి దేవుని వాక్యాన్ని మన బ్రతుకుల్లో నెరవేర్చుకొనుటకు జీవించినంతకాలం ప్రయత్నిస్తూనే ఉండగలం. ఎన్ని వాక్యాలు మన బ్రతుకుల్లో ఆచరణలో చూపగలమో వాటన్నిటి విషయంలోను ఇతరులకు తీర్పుతీర్చగలం. శిక్ష విధించు వారు దేవుడే!

పై వాక్యవిషయమై మరింతగా తెలుసుకొనేందుకు మరో వివరణ... తాము చేస్తున్న చెడుపని ఇతరులకు చేయరాదని ఎవరూ చెప్పకూడదు. ముందు ఆ పనిని తామే విసర్జించి ఇతరులకు చేయరాదని బోధించాలి. లేనియెడల ఆ చెడుపనిని బట్టి తీర్పుతీర్చబడతారు. నాశనమై'పోతారు.' మనలో అనేకులు తాము తప్పులు చేస్తూ.. ఆ తప్పులు ఇతరులు చేయరాదని బోధిస్తుంటారు. అట్టి బోధలు బోధించువారికే దేవుడు తీర్పుతీరుస్తారని పై వాక్యం చెబుతుంది. అందుకారణంగానే అట్టి వారెందరో సేవలో దినదినం దిగజారిపోతున్నారు. ఇప్పటికే అట్టివారెందరో 'పోయారు'.

మీరు తీర్పుతీర్చండి. అంతకుముందే ఆ తీర్పుతీర్చే విషయంలో నిర్మలులై ఉండండి. ఇది దైవచిత్తం. అందరూ ఎరుగుట ఆవశ్యం. అట్టి వారి బోధలే లోకాన బహుగా ఫలిస్తాయి. దేవుని సంతోషింపజేస్తాయి. – రాజు వైకె.

ఎలా చెప్పినా పర్వాలేదులే అనుకోకండి. దేవుడు చెప్పినట్లే చెప్పాలి.. అనుసరించాలి

# తెలుసుకుందాం!

**★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును**



భూమిపై ప్రస్తుతం ఎన్ని రకాలు చెట్లు జీవిస్తున్నాయో మీకు తెలుసా? మూడు లక్షలట!

❖ శరీరంలో మొత్తం రెండు లక్షల చెమట గ్రంథులు ఉండగా వాటిలో ఇరవై ఐదు వేల చెమట గ్రంథులు పాదంలోనే ఉంటాయి.

❖ మనుషులు తవ్విన అతి లోతైన సొరంగం రష్యాలోని కోలా పెనిన్సులాలో ఉంది. ఎప్పుడు మొదలెట్టారో తెలియదు కాని 1987లో పూర్తయ్యిందని చెప్తారు. ఆ సొరంగం లోతెంతో తెలుసా? 12,262 మీటర్లు... అంటే 7.6 మైళ్లు.

❖ అడవి పండా తినే ఆహారంలో తొంభైశాతం వెదరు చెట్టు ఆకులే.

❖ అన్ని భాషల్లో కంటే ఆంగ్ల బాషకే ఎక్కువ పదసంపద ఉంది. మొత్తం ఎనిమిది లక్షల పదాలు ఉన్నాయి ఆ భాషలో.

❖ ప్రపంచం మొత్తం మీద పూర్తిగా కాంక్రీట్‌తో నిర్మించిన స్టేడియం 'హార్వర్డ్ స్టేడియం'.

❖ అత్యంత వేగంగా ఎగరగలిగే పక్షి డేగ. దాని వేగం గంటకు 160 కిలోమీటర్లకు పైమాటే.

❖ పావురాలు అల్ట్రావయొలెట్ కలర్ కూడా చూడగలవు.

❖ ప్రపంచంలో అందరికన్నా డచ్ ప్రజల సగటు ఎత్తు ఎక్కువ.

❖ పౌష్టికతలో గాడిద పాలుకు మనిషి పాలుకు చాలా దగ్గరి పోలికలు ఉంటాయట.

❖ మనుష్యుల చేతి వేలిముద్రల్లాగే పిల్లుల ముక్కు ముద్రలు వేరువేరుగా ఉంటాయి.



జంతువుల్లో గజ ఈతరాలు ఎవరో తెలుసా? పోలార్ బేర్. అది ఆగకుండా అరవై కిలోమీటర్లు ఈదగలుగుతుంది.



పాము జాతిలో సముద్రపాములు అతి విషపూరితమైనవి.

❖ మనిషి శరీరంలో కాలేయం 500 రకాల విధులను నిర్వర్తిస్తుంది.

❖ ఇసుక తుఫానులు ఎక్కువగా వస్తున్నది ఆస్ట్రేలియా ఖండంలో.

❖ ఉడతలకు మతిమరుపు బాగా ఎక్కువ కాబట్టి అవి దాచుకున్న ఆహారంలో సగభాగం వాటికే దొరక్కుండా పోతుందట.


❖ పడుకున్నప్పుడు - ఎనిమిది మందిలో ఒకరు గురక పెడతారు. పదిమందిలో ఒకరు నిద్రలో పళ్లు కొరుకుతారు.

❖ కుందేలు దంతాలలో పెరుగుదల ఎప్పటికీ ఆగిపోదు.




భూమ్మీద ఉన్న అన్ని జంతువుల్లో ఎక్కువ మాంసం తినగలిగే జంతువేదో తెలుసా? అలస్కాలో నివసించే బ్రౌన్‌బేర్.

ఆడవాళ్ళ మెదడు కంటే మగవాళ్లది పదిశాతం పెద్దదిగా ఉంటుంది.



పండా ఎలుగు చూస్తే భారీగానే కనిపిస్తుంది కాని అది పుట్టినప్పుడు మాత్రం సరిగ్గా ఎలుకసైజులో ఉంటుంది.



❖ బాగా ప్రాణం నష్టం కలిగిస్తున్న వ్యాధి మలేరియా. ఆ వ్యాధి కారణంగా సంవత్సరానికి 1.5 మిలియన్ ప్రజలు మరణిస్తున్నారు.

**ఇది నిజం! నమ్మాలి మీరు!!**

ప్రార్థన చేస్తేనే ప్రపంచం మారదు? మారుతుందని చెప్పిన వారు దుర్భోధకులే! వారిని నమ్మి మోసపోకండి. దేవుని వాక్యము మాత్రమే ప్రపంచాన్ని మార్చగలదని ఎరగండి. - బ్రదర్ వైకెయార్

# నాడు ఏలియా ప్రార్థిస్తే జరిగిందే...
# నేడు కూడా 'క్రైస్తవనాడు' ప్రార్థిస్తే జరిగింది!

★ మీ విశ్వాసము మనుష్యుల జ్ఞానమును ఆధారముచేసికొనక దేవుని శక్తిని ఆధారము చేసుకొని యుండవలెనని, నేను మాటలాడినను, సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, "పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు "కనపరచు" "దృష్టాంతములనే" వినియోగించితిని.

● క్రైస్తవనాడు ప్రార్థనకు అక్షర సాక్ష్యం.. దేవుడిచ్చిన జవాబుకు సాదృశ్యం పడిన వర్షాలే ! ● దేవుడిచ్చిన జవాబుకు దృష్టాంతం అప్పటినుంచి కురుస్తున్న దీవెన కరమైన వర్షాలే!!

**❒ క్రైస్తవనాడు కథలు చెప్పదు. చెప్పేవారిని ఉపేక్షించదు. ❒ క్రైస్తవనాడు ఏం చెప్పినా అందుకు సంబంధించిన ఆధారాలు 'దృష్టాంతములై' ఉంటాయి. అట్టి స్థితినిచ్చిన 'దేవునికి స్తోత్రము"**

**రాష్ట్రంలో ఎండలకు ప్రజల ఇక్కట్లు ఎక్కువైనప్పుడు 2010 మే 1-15న క్రైస్తవనాడు ఇలా ప్రార్థించింది.**

## మండుతున్న ఎండలు!

- ❒ రాష్ట్రవ్యాప్తంగా ఎండలు మండుతున్నాయి
- ❒ భూగర్భ జలాలు అడుగంటుతున్నాయి
- ❒ రాష్ట్రంలో పెరుగుతున్న నీటి ఎద్దడి
- ❒ ఎండిపోతున్న జలశయాలు
- ❒ నీటికై కిలోమీటర్ల దూరం ప్రజల ప్రయాణం
- ❒ రాష్ట్రవ్యాప్తంగా నమోదౌతున్న మరణాలు
- ❒ ప్రత్నమ్నాయ పనుల్లో ప్రభుత్వం
- ❒ ఇదీ ఈ ఎండాకాలంలో రాష్ట్రం పరిస్థితి

ఈ సంవత్సరం రుతుపవణాలు సకాలంలో వస్తున్నాయన్న ప్రకటన ప్రజలకు కొంత చల్లదానాన్ని ఇచ్చింది.

★ **రుతువుల ప్రకారము వర్షము కురిపించెదను, దీవెనకరమగు వర్షములు కురియును.**

*బైబిలు ద్వారా పై వాక్యం దేవుడు మనకు తెలియజేసిన తన వాగ్దానము.కాబట్టి సకాలంలో ఋతుపవణాలు రాష్ట్రంలో ప్రవేశించి వర్షాలతో రాష్ట్రాన్ని సుభిక్షం చేయాలని మన ప్రార్థనల్లో గుర్తుచేసుకుందాం. దేవుడు మన మనవి వినును గాక -ఆమెన్. -క్రైస్తవనాడు*

*2010 మే 1-15 క్రైస్తవనాడులో ప్రచురితమైంది*

**దేవుడు దీవెనకరమైన వర్షాలను దయచేయుతోడనే 2010 జూన్ 1-15న దేవునికి క్రైస్తవనాడు ఇలా కృతజ్ఞతాస్తోత్రము చెల్లించింది.**

## చల్లబడిన రాష్ట్రం! దేవునికి స్తోత్రం!!

★ **యేసు కన్నులు పైకెత్తి - తండ్రీ, నీవు నా మనవి వినినందున నీకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుచున్నాను. నీవు ఎల్లప్పుడును నా మనవి వినుచున్నావని నేనెరుగుదును**

**ప్రభువైన యేసు చేసిన ప్రార్థన మనకు మాదిరి. మన యెడలను నిజం చేస్తున్న దేవునికి స్తోత్రం.**

గత సంచికలో 'మండుతున్న ఎండలు' వార్తలో క్రైస్తవనాడు విజ్ఞాపనలు విని తన దీవెనకరమగు వర్షాన్ని దయచేసిన దేవునికి స్తోత్రం. క్రైస్తవనాడు వార్తను బట్టి అనేకమంది ప్రార్థించామని తెలిపారు. వారందరికి వందనములు. ఇది దేవుడు మనకిచ్చిన విజయం. ఇటువంటి వెన్నిటినో క్రైస్తవనాడు ప్రచురించింది. వాటన్నిటికి దేవుని యొద్దనుండి సమాధానం వచ్చింది. అవి నెరవేరుటే ఆయనిచ్చు సమాధానం. ప్రియపాఠకులూ! మన రాష్ట్రం మరియు పాలకులను గురించి అవసరమైనప్పుడల్లా ఈలాగుననే ప్రార్థిద్దాం. వాటిని సఫలం చేయుట దేవునికి తగును.'దేవునికి స్తోత్రము' -క్రైస్తవనాడు

★ **నన్ను బలపరచువాని బట్టియే నేను** (మనం) **సమస్తమును చేయగలను**(ము)

*2010 జూన్ 1-15 క్రైస్తవనాడులో ప్రచురితమైంది*

**నవంబర్‌లో కూడా వర్షాలు ఆగక తుఫాను హెచ్చరికలు వెల్లువెత్తనున్నాయన్న వార్తలు వెలువడిన తరుణంలో క్రైస్తవనాడు దేవుని ఇలా ప్రార్థించింది. క్రింది ఇవ్వబడినవన్నీ క్రైస్తవనాడు పాఠకులకు ఆయా పేపర్లలో తెలిసిన విషయాలే.**

## ప్రభువా ఇక చాలు!

**మే** నెలకు ముందు వర్షాల్లేక రాష్ట్రం విలవిల్లాడింది.. ఎండలు ప్రతాపం చూపాయి. ప్రజలు నీళ్లకై కిలోమీటర్ల దూరాన ప్రయాణించాల్సి వచ్చింది. క్రైస్తవనాడు పరిస్థితులను అవగాహన చేసుకొంది. దేవుడిచ్చిన వాగ్దానాలను బట్టి దేవున్ని వేడింది. మేనెల 1-15 క్రైస్తవనాడులో ఆ విషయం కన్పిస్తుంది. పాఠకులూ ప్రార్థించారు. క్రైస్తవనాడు స్థాపించిన గత నాలుగేండ్ల నుండి వర్షాలకై ఇలా ప్రార్థించి దేవుని అడగలేదు. కానీ ఈ సంవత్సరం ప్రజల ఇక్కట్లు చూచి క్రైస్తవనాడు తట్టుకోలేకపోయింది.. దేవుని వేడింది. దేవుడా వేడుకోలును విన్నారు! తత్‌ఫలితం.. రాష్ట్రంలో ఇప్పటి వరకు కనీవినీ ఎరుగని రీతిన వర్షపాతం నమోదైంది.అందుకు 'దేవునికి స్తోత్రము.' గత 50 ఏళ్లలో ఇదే రికార్డని అధికారులు చెబుతున్నారు. విశాఖలోనైతే మరో రెండేండ్ల వరకు నీటికి ఇక్కట్లుండవని చెబుతున్నారు. జలాశయాలు నిండుకుండలయాయి.అడుగంటిన

భూగర్భజలాలు పెరిగాయి.ఇది దేవుడు మన రాష్ట్రం యెడల చేసిన కార్యం. మన ప్రార్థనా విన్నపములు వినిన దేవుడే మనకు నిరంతరం ఆదరణ. దేవుడు ఏ కార్యం నెరవేర్చాలన్నా బైబిల్లోగల లేఖనాలే ఆధారం. ఆయా లేఖనాలే దేవుడు మనయెడల ఏం చేస్తారో తెలుపుతాయి. వాటిని బట్టి మాత్రమే ఆయన్ను మనం వేడాలి. మన కోరిక అనేకులకు ఆశీర్వాదమవాలి. అపుడే మన ప్రార్థనలకు దేవుడు జవాబు వెంటనే ఇస్తారు. అక్కరలు గల అనేక విషయాల్లో మన రాష్ట్రం కోసం మనం ఇలా ప్రార్థిద్దాం... ఫలితాలు దేవుడిస్తారు... ఇది బైబిలు బయల్పరచిన నిజం. ఇప్పుడు ఇంకెన్నో తుఫానులొస్తాయన్న వార్తలతో ప్రజలు భీతావహులౌతున్నారు. అందుకే క్రైస్తవనాడు 'మరల ప్రార్థిస్తూ దేవుని వేడుతుంది... ప్రభువా ఈ సంవత్సరంలో వర్షాలిక చాలని!' మన మనవి విని దాని సఫలము చేయు 'దేవునికి స్తోత్రము'. రుతువుల ప్రకారం 'దీవెనకరమగు' వర్షాలను దయచేస్తానన్న దేవుని మాటే మనకు శిరోధార్యం... బలం! ఆమాటను బట్టే మే నెల క్రైస్తవనాడు దేవుని వేడింది.ఆ వేడుకోలునుబట్టి ఆశీర్వాదకరమగు వర్షాన్నిచ్చిన దేవునికి మరోమారు కృతజ్ఞతాస్తుతులు చెల్లిస్తున్నాం. -క్రైస్తవనాడు.

*2010 నవంబర్ 1-15 క్రైస్తవనాడులో ప్రచురితమైంది.*

*క్రైస్తవనాడు యెడల, చేస్తున్న విజ్ఞాపణలయెడల దేవుడు వెంటనే జవాబులిస్తున్న విధానాన్ని బట్టి మన ప్రభువైన యేసుక్రీస్తు నామమున దేవునికి కృతజ్ఞతలు చెబుతు స్తోత్రము చెల్లిస్తున్నాము. అలాగే ప్రార్థనలో ఏకీభవిస్తున్నామని చెబుతున్న అనేకమంది పాఠకులకు ఈ సందర్భంలో మరోసారి కృతజ్ఞతలు చెపుతున్నాం.*

దేవుడు 'క్రైస్తవనాడు' మనవి ఎల్లప్పుడు వినుచున్నారని తెలుపుటకు సంతోషిస్తున్నాం. బైబిల్లో జరిగినవి వ్రాయబడ్డాయి. అవి ఆనాడే జరిగాయని, ఇప్పుడు జరగవని తలంచకండి. దేవుడు నిన్న,నేడు ఏకరీతిగా ఉన్నారని మరువకండి. అందుకు నిదర్శనం గానే 'క్రైస్తవనాడు' యెడల చేసిన కార్యాలను సాక్ష్యార్థముగా రుజువులతో సహా ప్రకటించాలనుకుంటున్నాం. అందు మొదటిదే మీరిప్పుడు చదివేది. ప్రవక్త ఏలియా వర్షం కురవద్దంటే కురవలేదని, తర్వాతి దినాల్లో కురవమని ప్రార్థిస్తే కురిసిందని మనకు బైబిలు ద్వారా తెలుసు. గతేడాది రాష్ట్రంలో విపరీతమైన ఎండలకు ప్రజలు నీళ్లకై కిలోమీటర్ల దూరం నడవాలని దుస్థితిని అప్పుడు 'క్రైస్తవనాడు' ఇలా బయల్పరచింది. దేవుని వేడింది. పాఠకులకు తెలిసిందే. ఆ ప్రకటన మరోసారి తేదితో సహా ఇస్తున్నాం చదవండి..

చదివారుగా! 'క్రైస్తవనాడు' ప్రార్థనకు వెంటనే దేవుడిచ్చిన జవాడుకు సాక్ష్యంగానే వర్షాలే వర్షాలు! రాష్ట్ర చరిత్రలో అంత దీవెనకరమైన వర్షాలు మునుపులేవు, ఇదో చరిత్ర! కాదనలేరు. జలాశయాలు నిండుకుండలయాయి. అయినా విపరీత నష్టాలు లేవు. తుఫానుల విలయతాండవాలు అసలేలేవు, అలా డిసెంబరు వరకూ వర్షాలే వర్షాలు! మరీ ఎక్కువై నష్టాలు కలగొచ్చు అన్న వార్తలు తుఫానులు భీభత్సాలు సృష్టించనున్నాయన్న వార్తలు మీడియాలో వెల్లువెత్తిన తరుణంలో 'క్రైస్తవనాడు' మరలా ప్రార్థించింది. అదీ చదవండి...

చదివారుగా! ఆశ్చర్యం జరిగించారు దేవుడు. తుఫానులు లేవు, భీభత్సాలూ లేవు, అంతా ప్రశాంతం. ఇది 'క్రైస్తవనాడు' ప్రార్థనకు దేవుని జవాబు అని పాఠకుల ఆనందం, వర్ణింపశక్యం కాలేదు. ఈ ప్రత్యేక సంచికలో ఈ విషయాన్ని మరింతగా మీతో పంచుకోవాలన్నదే మాకు సంతోషం. అందుకే ఇలా ఇచ్చాం. ఇందువల్ల మాకేదో గొప్పరావాలని కాదు. దేవుడు ఎవరు ప్రార్థించినా వింటారన్నది బయల్పరచడానికేనన్నది అందరూ ఎరగాలి. అందుక్కారణం... వాక్యానుసారంగా జీవిస్తూ, అందుకు సంబంధించిన వాటిని అడిగేవారందరి మనవి దేవుడు వింటారు. మన రాష్ట్రంలో ప్రజలు నీళ్లకు పడిన బాధలు నా ప్రయాణంలో చూసాను, మనస్సు ఆగలేక ప్రార్థించా. నా రాష్ట్రం సుభీక్షమవాలి. మనమంతా బాగుంగాలి. అదే మా కోరిక, దేవుడు మన మనవి విన్నప్పుడు, 'కృతజ్ఞత' చెప్పుట మరువరాదు, ఇందేదరో చేస్తున్నది, 'కృతజ్ఞతలు' మాత్రమే మననుంచి ఆయన కోరేది, వర్షాలు కావాలని ప్రార్థించిన తర్వాత వర్షాలు కురిసాయి, వెంటనే దేవునికి 'కృతజ్ఞతలు' తెలిపింది 'క్రైస్తవనాడు', 'ఇకచాలు ప్రభువా' అని ప్రార్థించింది. అందుకు కృతజ్ఞతలు ఈ విధాన తెలుపుతోంది 'క్రైస్తవనాడు'. దేవుడు 'క్రైస్తవనాడు' మనవి వినుటకు ప్రత్యేక కారణం ఏమంటే 'క్రైస్తవనాడు' ముందుపేజీలో స్థాపించినప్పటినుంచి యేసుక్రీస్తుని అనేక నామాలతో వర్ణించుటయే, అది సువార్త, ఆ విధాన సువార్త ప్రకటిస్తున్న తొలి పేపరు 'క్రైస్తవనాడు', అట్టి ధన్యత మాకిచ్చి తద్వారా పాఠకులను, ప్రోత్సాహకులను ఆశీర్వదిస్తున్న 'దేవునికి స్తోత్రము', 'క్రైస్తవనాడు'లో పాలి వారందరికి వేం తెలిపేదొకట..అదేమంటే 'క్రైస్తవనాడు'లో పాతివారవక ముందు తర్వాతి పరిస్థితులను భేరీజు వేసి చూచుకోండి. తేడా స్పష్టంగా కన్పడుతుంది. ఇది ఎందరో పాఠకులు, ప్రోత్సాహకులు ఇస్తున్న సాక్ష్యం. అందుక్కారణం సువార్త ప్రచురించు, దేవుని వాక్యపులోతులను ఆలవోకగా తెలియజేయు 'క్రైస్తవనాడు'కు మీరూ సహకారులగుటయే. మరలా మరో సాక్ష్యాదారంతో మీముందు కోస్తాం.

**"దేవుని కోసం చేసే సేవలు ప్రకటించబడాలన్నదానికి బైబిలే సాక్ష్యం. అలాగే దేవుడు తన సేవకులైన వారియెడల చేసిన కార్యాలు ప్రకటించబడాలి, ప్రచురించబడాలి. అందుక్కూడా బైబిలే సాక్ష్యాధారం."**

పై మాటలను బట్టి ఎందరో నన్ను సంప్రదిస్తూనే ఉన్నారు. 'క్రైస్తవనాడు' పై మాటలకు సంపూర్ణ అర్హత కలిగి ఉందని మానమ్మకమని ఎందరో నాకు తెలిపారు. ఎందరో సేవకుల, పరిచర్యలను వివరిస్తూ, హెచ్చరిస్తూ క్రీస్తురాజ్యవ్యాప్తిలో ఇతోధిక సేవ చేస్తున్న మన 'క్రైస్తవనాడు' యెడల దేవుడు చేసిన కార్యాలను ప్రచురించండని నన్ను కోరిన అనేకుల ఆసక్తే ఈ విధాన వీలును బట్టి అప్పుడప్పుడు ప్రచురిస్తూ తెలియజేస్తుంటాం. ఎవరేం చెప్పినా వినండి, పరీక్షించండి. గ్రుడ్డిగా ఎవర్ని, దేన్ని నమ్మరాదు. దేవున్నే రుచిచూచి తెలుసుకోమని చెప్పే గొప్ప గ్రంథం బైబిలును కలిగున్నవారం. దేవుని కంటే ఎవరూ గొప్పోళ్లు కారన్నది ఎరగండి. అలాంటిభ్రమలో మీరిప్పటికీ ఉంటే తక్షణం భ్రమను వీడి దేవుడే ఉన్నతుడు, రక్షకుడని గుర్తించి స్తుతించండి.

**"మనుష్యులు మిమ్మల్ని వాడుకొని, తాము బాగుపడి పేరుతెచ్చుకుంటారు. దేవుడు మనల్ని వాడుకుంటూ, మనకు మంచిపేరు, గౌరవాన్ని ఇస్తారు. తద్వారా తన్ను మహిమపరచుకొంటారు".**


ఇది క్రైస్తవ ఆధ్యాత్మికలో మొదటి పాఠంగా అందరూ నేర్చుకోవాలి. తమ బ్రతుకుల్లో అన్వర్తించుకోవాలి. ఆచరణలో అందరికీ కన్పడేట్లు జీవించాలి. *-బ్రదర్ రాజు వైకె*

★ కొండెగాడు లేనియెడల జగడము చల్లారును



క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

దేవుని దయవలన, మనుష్యుల దయవలన, పాఠకులైన మీ అందరి సహాయ సహకారాలతో 'క్రైస్తవనాడు' 6వ సంవత్సరాన ప్రవేశించింది. అందుకు 'దేవునికి స్తోత్రము'.




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

*(మొదటిపేజీ తరువాయి...)*

ఆజాతినుంచే లోకరక్షకుడు వస్తాడన్నది మరొకటి. దేవుని గూర్చి తెలుసుకోవాలన్నా, దేవుని చూడాలన్నా రెండింటికి యూదా జాతే కారణంగా కన్పడుట మనకు ఆశ్చర్యంగానే కన్పడవచ్చు.. కాని అది దేవుని ప్రణాళికన్నది బైబిలు చదివి గ్రహిస్తే సులువుగానే గ్రహించగలం.

దేవుడు సర్వలోకులకు తండ్రని బైబిలు బయల్పరచింది. తన్నుగూర్చి తన బిడ్డలైన వారందరికీ తెలిపేందుకు లోకంలో ఓ జనాంగమైన ఇశ్రాయేలు వారిని దేవుడు తొలుత ఏర్పాటు చేసుకున్నారు. వారిలో ఓ జాతే యూదా. **అట్టి యూదా వారిలో దేవుడు 'ప్రసిద్ధుడు'** అన్న బైబిలు మాటనే మీరు పైన చదివారు. దేవుడు వారిలో 'ప్రసిద్ధుడు'. వారి ద్వారా మిగతా ప్రపంచానికి తన్నుతాను బయలు పరచుకొనుటలో దేవుని ఉద్దేశ్యము గ్రహించాలంటే తప్పక బైబిలు చదవాల్సిందే.. ధ్యానించాల్సిందే.

ప్రసిద్ధుడైన దేవుని ఎరిగిన వారందరూ లోకంలో 'ప్రసిద్ధులు' కాగలరు. లోకంలో ఎవరు ఎమై యున్నారో లేక ఏం కలిగున్నారో దాన్ని వారి దగ్గరకొచ్చిన వారికి ఇవ్వ గలరన్నది మనకు తెలుసు.

10లో

# డా. పాల్ దినకరన్ కుటుంబం ముఖ్య అతిథులుగా...

## Foundation Stone Laying Ceremony of St. Luke's School & College of Nursing Complex




డా॥. పాల్‌దినకరన్, స్టెల్లాదినకరన్ దంపతులు ముఖ్య అతిధులుగా విచ్చేసి సెయింట్‌లూక్ విద్యాసంస్థల ప్రారంభోత్సవ శిళాఫలకాన్ని ప్రార్ధన చేసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల దినకరన్ మాట్లాడుతూ లూక్ విద్యాసంస్థలు రాబోయేకాలంలో ఓ యూనివర్సిటీగా వెలు గొందాలని ఆకాంక్షించారు. విద్యాసంస్థల కరస్పాండెంట్ ప్రీతంలూక్ తన ఆకాంక్షను నిజంచేసి తద్వారా అనేక మందికి ఆశీర్వాద కారకులవగలరన్నారు. నర్సింగ్ విద్యార్థినుల సేవాభావాన్ని, తన తండ్రి విషయంలో వారు చూపిన ప్రేమను తామెన్నడూ మరువలేమన్నారు. నర్సుల జీవనమే సేవంటూ వారిని గురించి అభివర్ణించారు. ఆ సేవ క్రీస్తు ప్రేమకు సాదృశ్యమన్నారు. అట్టి సేవా పరిచర్య చేసే నర్సింగ్ విద్యాసంస్థలకు అంకురార్పణ చేసిన దీర్ఘదర్శి డా॥లూక్ కొనియాడదగినవారన్నారు. ప్రస్తుత కరస్పాండెంట్




ప్రీతంలూక్, సువార్త గాయకులు ఆశీర్వాద్ లూక్‌లు వారి కుమారులే. ఆ తండ్రి సేవాభారాన్ని ఆయన కుమారులు ప్రీతంలూక్, ఆశీర్వాద్‌లూక్‌లు మరింత ముందుకు తీసుకెళ్లాలని డా॥ పాల్ దినకరన్ ప్రార్థించారు. కార్యక్రమంలో డా॥పాల్‌దినకరన్ తండ్రైన డిజిఎస్ దినకరన్ పాడిన పాటను ఆశీర్వాద్‌లూక్ పాడారు. ఆ పాట అక్కడనేకులకు డిజిఎస్ దినకరన్‌ను గుర్తుచేసింది. కార్యక్రమంలో విశాఖ క్రైస్తవనాయకులు, కాపర్లు, ప్రముఖులెందరో పాల్గొన్నారు. వర్షం కార్యక్రమానికి అంతరాయం కల్గించొచ్చన్న పరిస్థితి ప్రారంభానికి ముందు కన్పడింది. దేవుని కృప, ఆశీర్వాదాలే కార్యక్రమం ఎట్టి ఆటంకం లేకుండా జరిగేందుకు తోడ్పడిందని అందరూ సంతోషాన్ని వ్యక్తపరచారు.






## ప్రజలకు చేరువౌతున్న...

ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అందర్నీ కలుపుకు పోతున్నారు. ప్రజల మనసులు గెలుచుకొనేందుకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నారు. పథకాలతో మున్ముందుకు దూసుకెళ్తున్నారు. ఓ పక్క జగన్ ప్రభంజనాన్ని తగ్గిస్తున్నారనే కేడర్ భావిస్తోంది. కేసిఆర్ తెలంగాణ వాదంతో బలీయమైన శక్తిగా ఎదుగుతున్నా త్వరలోనే అధిష్టానం తీసుకోనున్న నిర్ణయంతో ఆయనకు చెక్ పెట్టొచ్చన్న ధీమాను కిరణ్ కన్పరుస్తున్నారు. తెలంగాణ, జగన్ వ్యతిరేకతలను రానున్న రోజుల్లో మరింతగా ఎదుర్కోని పార్టీని ముందుకెళ్తారన్న ఆశాభావాన్ని పార్టీ శ్రేణులు కలిగున్నాయి.

**టూకీగా...**

- సోనియా రాక! కాంగ్రెస్ వాదుల్లో ఉత్సాహం!!
- గాలి జైలుకి... వైభోగం వెనక్కి... భవిష్యత్తు? దేవునికెరుక!
- కరీంనగర్ లో గర్జించిన కెసియార్.
- సకలజనుల సమ్మెతో స్థంబిస్తున్న తెలంగాణ... ప్రత్యమ్నాయాల్లో ప్రభుత్వం.
- కృష్ణాలో తిరిగి ఓదార్పు....జనంలోనే జగన్.
- తెలంగాణ వాదానికి వ్యతిరేకమని చెప్పేందుకేనా ఉపఎన్నికల్లో పాల్గొంటామని కాగ్రెస్ అంటోంది?
- సోదాలు, ఎంక్వైరీల్లో సిబిఐ బిజీ బిజీ అక్రమార్కుల్లోగుబులు.

ఇవీ, ప్రస్తుతం రాష్ట్రమంతటా వినిపిస్తున్నాయి.


## రాజీనామాకు దూరం!

**★ నీ మాటలు అవునంటే అవును, కాదంటే కాదు. ★ వేషధారులైయుండకుడి.**



యేసు పలికిన పైరెండు మాటలను సికింద్రాబాద్ ఎమ్మెల్యే శ్రీమతి జయసుధ చేతల్లో చూపారని క్రైస్తవనాయకులు భావిస్తున్నారు.కొందరు జగన్ కోసం రాజీనామాలను సమర్పిస్తూ వారికున్న కారణాలను వారు చెప్పారు. జయసుధ మాత్రం రాజీనామా చేయలేదు. ప్రస్తుతం ఎవరి రాజీనామాలు ఆమోదించబడని పరిస్థితి. అది తెలిసీ రాజీనామా చేయుట వేషధారణే అని ఆమె భావించారని తెలుస్తోంది. రాజీనామా ఇస్తే ఆమోదించబడాలి. లేకుంటే ఆమోదింపజేసుకోవాలి.అది సాధ్యం కానప్పుడు రాజీనామా డ్రామాగానే అందరికి కన్పడుతుందన్న అభిప్రాయం ఆమెకు ఉండొచ్చంటున్నారు. క్రైస్తవులు మాటంటే మాటే. అట్టి స్థితి ఆమెలో స్పష్టంగా కన్పడిందని అనేక మంది పాస్టర్లు ఆమె నిర్ణయం పట్ల తమ హర్షాతిరేఖాలను వెలిబుచ్చారు. అధికారములు దేవుని వలన నియమింపబడియున్నవన్నది ఆమెకు తెలుసు అన్న సంగతి ఇలా బయల్పడిందని అనేకమంది క్రైస్తవనాయకులు, కాపర్లు అనుకుంటున్నారు.

★ మూర్ఖుడు కలహము పుట్టించును కొండెగాడు మిత్రభేదము చేయును




★ ఈ దేవుడు సదాకాలము మనకు దేవుడైయున్నాడు మరణ పర్యంతము ఆయన మనలను నడిపించును.
★ ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను

*(9వ పేజీ తరువాయి ...)*

అంటే జ్ఞానమున్నవారు జ్ఞానాన్ని, ధనమున్న వారు ధనాన్ని తమ యొద్దకొచ్చే వారికి వారి వారి అక్కర చొప్పున వారికున్న అవకాశాన్ని బట్టి ఇవ్వగలరు. అందువల్లే ప్రసిద్ధుడైన దేవుని ఎరుగుతూ ఆయనిష్టప్రకారం చేయువారందరు లోకంలో దిన దినము ప్రసిద్ధులగుచున్నారు. ఇది కంటికి కన్పడే నిత్య సత్యం. అందుక్కారణం అట్టివారందరు 'సత్యము' అయిన దేవుని 'వాక్యము'ను బైబిలు ద్వారా ఎరుగుటయేనన్నది నిర్వివాదం. అందు మేముండుట దేవుడు మాకిచ్చిన భాగ్యము.. అందుకు 'దేవునికి స్తోత్రము'.

ఎవరైనా తావెరిగిన దాన్ని ఇతరులకు తెలియజెప్పుటకు సంకోచించరు. అలా చెప్పేవాటిలో మంచి చెడులు మిళితమై ఉండొచ్చు. కాని దేవుని గూర్చి తెలియజెప్పువారెవరైనా కేవలం మంచినే చెబుతారు. అది సమాజానికి మేలుచేస్తుందే గాని కీడుచేయ్యదు. అందువల్ల దేవుని గూర్చి ఎవరు చెప్పినా, ఏం చెప్పినా వినాలి. వినుట తప్పుకాదు. విన్నదెంత వరకు నిజమన్నదే ఆలోచించాలి. అలా ఆలోచనలేక గ్రుడ్డిగా నమ్మేవారే మోసపోతుంటారు. అట్టివారి భక్తి భక్తేకాదు. అది కేవలము మూఢభక్తి. భక్తి మనుష్యులకు మేలుచేస్తుంది. మూఢభక్తి దేని గూర్చి ఆలోచించనివ్వదు. తుదకు పతనానికే దారితీయించొచ్చు కూడా! కాబట్టి ప్రతీవారు తమకున్న భక్తి ఎట్టిదో ఎప్పటికప్పుడే బేరీజు వేసుకుంటుండాలి.

లోకంలో మోసగాళ్లెందరో ప్రసిద్ధులగు చున్నారు గదాయని మీకనిపించవచ్చు. అందుక్కారణం అనేకులకున్న మూఢభక్తే. దాన్ని వారు ఆసరాగ చేసుకొని ఏకంగా దేవుని పేరటే దోపిడీలు చేస్తుంటారు. కోట్లాది రూపాయలు పోగేసుకుంటుంటారు. వీరేదో స్థిరులైనట్లు తమకోసం కోటలను తలదన్నేలా మహలులను నిర్మించుకుంటున్నారు. **'ఘనత పొందిన వాడైనను మనుష్యుడు నిలువజాలడు'** అని బైబిలు చెబుతుంది. ఇది అనేకులకు తెలిసిందే అయినా కోట్లాది రూపాయలు వెచ్చించి రాజప్రాసాదాలు లాంటి విలాసవంతమైన భవనాలు నిర్మించు కుంటున్నవారు, నిర్మించు కొజూసేవారు మోసగాళ్లుకారా? ఆలోచించాలి! దేవుని గూర్చి చెప్పేవారే అలా ఉంటే..వారు చెప్పేదే దేవునికిష్టమైతే దేవుడు కూడా అట్టి వాడైయుండాలన్న అనుమానం రాకమానదు. దేవుడే అట్టివాడైతే సమస్తసృష్టి ఆయనకే సేవచేయాలి. సృష్టి ఆయనకు సేవచేస్తుందా? లేక మనకు సేవచేస్తుందా? ఆలోచించాలి!

సర్వసృష్టి మనకే సేవ చేస్తూ తరిస్తుందన్నది గమనార్హం. ఇది ఆయన ఆజ్ఞని బైబిలు స్పష్టీకరిస్తుంది. తద్వారా మనకవసరమైనవన్నీ సృష్టి ద్వారా పొందుతున్నాం. అందుక్కారణం... మనమందరం ఆయన పిల్లలంగాబట్టి. అందుకే తండ్రియైన దేవునికి పిల్లమైన మనందరిపై అంత ప్రేమ. ఆ ప్రేమను వర్ణింప ఈ మాటలు, రాతలు చాలావన్నది నేనెరుగుదును. దేవునికి మనపై ఉన్న ప్రేమను తెలిపేందుకు కొలమానం లేకపోవుటవల్లే...

**దేవుడు లోకమును 'ఎంతో' ప్రేమించెను.**

అని బైబిలులో మనయెడల తనకున్న ప్రేమను అంతింతని చెప్పక 'ఎంతో' అని దేవుడు తెలియజేసారు. దేవుని కుమారుడైన యేసుక్రీస్తు లోకానికి ఆయన్ను 'తండ్రిగా' బయలుపరచారు. దేవుడు మనకు 'నాన్న' అన్నది మనము వింటేనే మనసు పులకరించిపోతుంది. నేనెంత గొప్పవాన్నోగదా అని ఎవరికైనా అనిపించకమానదు. అందువల్లే దేవుడు తన బిడ్డలైన మనందరియెడల ఒకే రకమైన ప్రేమను కలిగున్నారని యేసు లోకానికి చెప్పారు.

దేవుని నమ్మిన, నమ్మకున్న వారందరిపైన తన సూర్యుని ఉదయువజేస్తున్నారని, వర్షాన్ని కురిపింపజేస్తున్నారని యేసుచెప్పిన మాటలు మనుష్యులకు ఎంతో ఆదరణగా కన్పడతాయి. అవును, దేవునికెట్టి పక్షపాతములేదు. రక్త మాంసముగల మనమే మన పిల్లలందర్ని ఒకేలా ప్రేమిస్తాం. మనకున్నదాన్ని సరిసమానంగా పంచుతాం. వారు సన్మార్గులైనా, దుర్మార్గులైనా, మంచివారైనా, చెడ్డ వారైనా. చెడ్డవారైనంత మాత్రాన ప్రేమించమా? వారి బాగుకోసం మరి ఎక్కువగా శ్రమించమా? మనకే మనపిల్లల యెడల ఇంత ప్రేముంటే దేవునికెంత ప్రేముంటుందో ఎవరు చెప్పగలరు? చెప్పుట అసాధ్యం. ఎందుకంటే దేవుడే చెప్పుకోలేక 'ఎంతో' అని వ్రాయించారు గాబట్టి. మనం మన పిల్లల్ని కన్నామనుకుంటున్నామేగాని నిజానికి ఆ పిల్లల్ని మనద్వారా కంటున్నది దేవుడేనని బైబిలు చెబుతుంది. ఆ విధాన మనము, మన పిల్లలందరు దేవునిష్టప్రకారం ఈలోకాన్ని జన్మిస్తున్నవారమే. అది ఎరిగినవారే దేవునికిష్టులై ఆయన చిత్తాన్ని ఈ లోకాన జరిగించగలరు. మన అందరి జీవితము ఈలోకములో యాత్ర వంటిదని ఎరగాలి. ప్రయాణికులు తిరిగి తమ ఇండ్లకు చేరినట్లు మనమందరం ఈ లోకయాత్రానంతరం దేవుని చెంతకు చేరాలన్నది దేవుని కోరిక. యాత్రికులు తమ తమ యాత్రలో ఆనందాతిశయాలను అనుభవిస్తారు. తమదగ్గర ఉన్న సొమ్మును యాత్రలో సంతోషంగా ఖర్చుచేస్తారు, కుటుంబస్తులకు అదో తీపిగుర్తుగా మిగులుస్తారు. యాత్రలో చూచిన ఆయా చోట్లలో ఆస్తులు కొనేందుకు ఆసక్తి చూపరు.

ఈలోకజీవితం ఓ యాత్రని గుర్తించాలి. యాత్రకునిలా ఈ లోకంలో జీవించు వారందరు సుఖసంతోషానందాలను కైవసం చేసుకోగలరు. అనేకులకు మాదిరి చూపగలరు. 'ప్రసిద్ధులు' అవగలరు. 'ప్రసిద్ధుడు' అయిన దేవుని ఎరిగినవారి జీవితాలు ఈలోకంలో అలాగే ఉంటాయి. అందుకు మన ప్రభువైన యేసుక్రీస్తు వారే ఉదాహరణ. ఆయన శిష్యులు నాడు అలాగే జీవించారు. అందువల్లే వారి పేర్లు విశ్వవ్యాప్తంగా బైబిలు ద్వారా ప్రతీ దినం చదువబడుతున్నాయి. వారిప్పుడు లేకున్నా వారి పేర్లతోనే సువార్తలుగా, పత్రికలుగా, క్రైస్తవులచే నిత్యం చదువబడుతూ ప్రకటించబడుతున్నాయి. దేవుడు 'ప్రసిద్ధుడు'. యేసుక్రీస్తు 'ప్రసిద్ధుడు'. ఆయన ఇష్టానుసారంగా జీవించిన ఆయన శిష్యులు 'ప్రసిద్ధులు'. మరి మీరు? ఆలోచించండి?

★ **ఈలోకపు జీవనోపాధిగలవాడైయుండి, తన సహోదరునికి లేమి కలుగుట చూచియు, అతనియెడల ఎంతమాత్రమును కనికరము చూపనివానియందు దేవుని ప్రేమ యేలాగు నిలుచును? చిన్నపిల్లలారా, మాటతోను నాలుకతోను కాక క్రియతోను సత్యముతోను ప్రేమింతుము. ఇందువలన మనము సత్యసంబంధులమని యెరుగుదుము.**

దేవుని నిత్యం ఎరగండి. మీరు ఎరుగినదాన్ని ఇతరులకు తెలపండి. అందుకు మీ శక్తిలోపం లేకుండా ప్రయత్నించండి. మీకున్న సమస్తాన్ని సమయానుకూలంగా దేవునిష్టప్రకారంగా మాత్రమే ఖర్చుచేయండి. అపాత్రదానం, అక్రమార్కులకు సహాయం చేయుట మంచిదికాదు. మీరు దేవుని కోసం చేస్తున్నదైనా, ఇచ్చేదైనా సక్రమంగా ఉందా లేదాయని పరీక్షించుకోవాల్సింది కూడా మీరేనన్నది ఎరగండి.

★ **దేవుడు మన హృదయముకంటె అధికుడై, సమస్తమును ఎరిగియున్నాడు గనుక మన హృదయము ఏ యే విషయములో మనయందు దోషారోపణ చేయునో ఆ యా విషయములలో ఆయన యెదుట మన హృదయములను సమ్మతి పరచుకొందుము.**

ప్రసిద్ధుడైన దేవుడు మనకు 'తండ్రని' మరవకండి. ఆయన ఇష్టానుసారంగా ఉన్నవారందరూ ప్రసిద్ధులవకమానరు. ఆయన ఇష్టాన్నంతా బైబిల్లో చదవగలం.. చూడగలం. యేసు మాటలలో చేతల్లో వినగలం.. చూడగలం.

★ **మనము సత్యవంతుడైన వానిని** (దేవుని) **ఎరగవలెనని దేవుని కుమారుడు**(యేసుక్రీస్తు) **వచ్చి మనకు వివేకమనుగ్రహించియున్నాడని యెరుగు దుము**

దేవుని కార్యాలు తనబ్రతుకు కాలంలో సంపూర్ణంగా నెరవేర్చిన యేసుక్రీస్తు ఎంతగా 'ప్రసిద్ధుడు' అయ్యారో ఆలోచిస్తే ఆశ్చర్యం కలుగుతుందెవరికైనా. ఎంతగా అంటే 'శకపురుషుడు' అయ్యేంతగా. 'శకపురుషుడని' లోకంలో ఒక్కర్నే పిలువగలం. ఆ ఒక్కరూ యేసే. లోకమంతా 'క్రీస్తుశకం'లోనే నడుచుట సంభ్రమాశ్చర్యం. ఇది దేవుని కార్యం.అందుకు 'దేవునికి స్తోత్రము'.

'ప్రసిద్ధుడు' అయిన దేవుని పనులు ఈ లోకాన ఉండగనే చేయండి. ప్రసిద్ధులు కండి. అట్టి సిద్ధ మనస్సు మీకుంటే.. దేవుని కార్యాలు తప్పక చేయగలరు. అందుకు మనకు సహాయకులు ఆ తండ్రీకుమారులే.

ట్రినిటి గ్లోబల్ ఇవాంజిలికల్ మిషన్
హైద్రాబాద్
6వ సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు
శుభాకాంక్షలు


రెవ.ఇ.ఇమ్మానియేలు


బ్రదర్ పి.ఎస్. జ్ఞానసుందర్


పాస్టర్. వి.ప్రభుకుమార్


బ్రదర్ ఇ.ఎస్. రాజు

6వ సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు'కు
శుభాకాంక్షలు
బెతెస్థా మినిస్ట్రీస్, విశాఖ


పాస్టర్ ఎస్. పరమానందం


బ్రదర్ ఎలీషా ఆనంద్


బ్రదర్ సామ్యూల్ ఆనంద్

డా. లాజరస్ ప్రసన్నబాబు, జయశాలి పి.డి. సుందర్రావ్‌లు ప్రసంగీకులుగా..

# జనారణ్యంలో క్రూరమృగాలు




***విశాఖపట్నం:*** స్థానిక గురజాడ కళాక్షేత్రంలో జరిగిన సభల్లో లాజరస్ ప్రసన్నబాబు మరియు పి.డి.సుందర్రావ్‌లు ప్రసంగించారు. ఈ సభలు 'జనారణ్యంలో క్రూరమృగాలు' పేరుతో జరిగాయి. అత్యధిక సంఖ్యలో ప్రజలు, విశ్వాసులు పాల్గొన్నారు. అనేకమంది స్థానిక కాపర్లేగాక ప్రముఖ క్రైస్తవనాయకులు కూడా ఈ సభల్లో కన్పడ్డారు. మొదటి రోజుల్లో పి.డి. సుందర్రావు కుమారుడు ప్రసంగించారు. చివరి రోజున పి.డి. సుందర్రావు ప్రసంగించారు. క్రైస్తవులు ఓ పద్ధతి ప్రకారం బైబిలు నేర్చుకోవాలని హితవుపలికారు. బైబిలు అర్ధంకానివారే లేఖనాలకు విపరీత భాష్యాలు చెప్తూ విశ్వాసుల్ని మభ్యపెడతారని చెప్పారు. ఆంధ్రాయూనివర్సిటీ తనకు ఓ ఎలిమెంటరీ స్కూలులా కన్పడుతుందన్నారు. మాజీమంత్రి మారెప్ప తన కాళ్లపైపడి నమస్కారించాడన్నారు. నన్ను అండర్‌ఎస్టిమెంట్ చేయకండన్నారు. తప్పుడు బోధలు చేప్పేవారిని గురించి చెబుతూ బ్రదర్ అనిల్ కుమార్ వేసిన చిందులు చూపి ఎలా గెంతు తున్నాడో చూడండన్నారు. పరిశుద్ధాత్మ వస్తే ఇలానేనా ప్రవర్తనుంటుందని ప్రశ్నించారు. నాలుగు రోజుల్లోను ప్రసంగాలు ఇలానే సాగాయి. ప్రభుత్వాలను, రాజకీయాలను, యూనివర్సిటీలనేగాక క్రైస్తవుల్లో అనేక రకాలవారినీ విమర్శిస్తూ బోధలు సాగాయి. ఈ బోధలపై క్రైస్తవుల్లో భిన్నాభిప్రాయాలు వెల్లువెత్తాయి. వీటికి తగువివరణ 'క్రైస్తవనాడు' ఇస్తే బాగుంటుందని అక్కడున్న కొందరు క్రైస్తవులు 'క్రైస్తవనాడు'ని కోరారు. దేవుని కొరకు జరిగిన, జరుగుతున్న వాటిపై ప్రతిస్పందిస్తున్న సంగతి మీరెరిగిందే. తగు సమయమందు వీలుని బట్టి ప్రతిఅంశంపై 'క్రైస్తవనాడు' వివరణ ఉంటుంది. తప్పక తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లు చదవండి.

# స్థలాలు / ఆస్తులు కూర్చుకొని 'పోవుటయే' దేవుని సేవా?!

సొమ్ములు యేసువి. కట్టాల్సింది దేవుని సంఘాన్ని. ప్రకటించాల్సింది దేవుని రాజ్యసువార్తను. అందుకు సొమ్ము యేసు ఇస్తే.. దేవుని సేవకివ్వబడిన ఆ సొమ్ములతో అనేకులు కట్టుకుంటున్నవి వారికిష్టమైన నిర్మాణాలు. విస్తరింపజేసుకుంటున్నవి వారి పేరు ప్రఖ్యాతులు... ఆస్తులు. దేవుని సేవా ముసుగులో ప్రస్తుతమిదే అనేకచోట్ల జరుగుతున్నది. అందులో ప్రముఖ బోధకులనిపించుకుంటున్న వారూ ఉన్నారు. పాఠకులూ! మీరు నమ్మట్లేదా? మీరు ఆశ్చర్యపోయే విధంగా "దైవోద్దేశాలు - దుర్బోధక, దురాశాపరుల క్రియలు" శీర్షిక బైబిలు లేఖనాల వెలుగులో త్వరలో... చదవండి. అనేకులతో పంచుకోండి.. దేవుని ఉద్దేశ్యాలను మాత్రమే ఎరగండి. ఆచరించి మరనేకులచే ఆచరింపజేయండి. - వైకెయార్.

# దొరలొస్తేనే....

సభలు, సదస్సులు. దొరలొస్తేనే పండగ, సందడి.
ఇదీ నేడు అనేకుల పరిస్థితి. ఈ స్థితి మారాలి. దేవుని లేఖనమర్మాలను ఎరుగుటకు ఆసక్తి కనబర్చాలి. - విశ్వాసులు

# విశాఖ వస్తున్న బిషప్ రిటివి

❍ సెప్టెంబర్ లో బర్న్ & షైన్ ఆరాధనాస్థలం ప్రారంభోత్సవం

❍ 23,24,25 తేదీల్లో స్పెషల్ మీటింగ్స్ సా॥ 6 గం॥ల నుంచి



***విశాఖపట్నం, సెప్టెంబర్ :*** పాస్టర్ సామ్యూల్ తాటికొండ బర్న్ & షైన్ మినిస్ట్రీస్ ఆరాధనాస్థలాన్ని ప్రారంభించుటకు బిషప్ రిటివి విశాఖ వస్తున్నారు. ఒకప్పుడు క్రైస్ట్‌చర్చి ఆధ్వర్యంలో ఈ మినిస్ట్రీ ఉండేది. క్రైస్ట్ చర్చి తరపున మునుపటి దినాల్లో తమిళనాడు తదితర ప్రాంతాలనుంచి బోధకులను విశాఖ తీసుకువచ్చేవారు. ఆ సభల్లో ఎంతో ఉజ్జీవం ఉండేదంటూ అనేకమంది కాపర్లు విశాఖలో చర్చించుకుంటుంటారు. గతేడాదినుంచి బిషవ్ రిటివి విశాఖవస్తూ అదే ఉజ్జీవాన్ని కొనసాగిస్తున్నారని చెప్పుకొంటున్నారు. 2012 జనవరిలో కూడా బిషప్ రిటివి బోధకునిగా సభలు జరగాల్సింది. కాని అనివార్య కారణాలు, అవాంతరాలు ఏర్పడుటవల్ల ఆ సభలను 2012 మే నెలకు వాయిదా వేసినట్లు తెలుస్తోంది. పాస్టర్ సామ్యూల్ తాటికొండ ఇప్పటివరకు స్థానిక హెచ్.బి. కోలనీలో గల ఓ కళ్యాణమండపంలో ఆరాధన జరిపేవారు. ఇకపైన విశాఖలోగల గురుద్వార్ జంక్షన్‌కు దగ్గరగా ఆరాధనా స్థలాన్ని ఏర్పాటుచేసుకున్నారు. ఇవి పూర్తిగా ఎయిర్‌కండిషన్ చేయబడిందని చెబుతున్నారు. ఈ ఆరాధన స్థలాన్ని ప్రారంభించుటకై బిషప్ రిటివి వస్తున్నారు. బిషప్ రిటివి ఆరాధన స్థలాన్ని ప్రారంభించుటకు వచ్చుట తమకెంతో సంతోషాన్ని కల్గిస్తుందని సంఘస్థులు చెబుతున్నారు. పాస్టర్ తాటికొండ దంపతులు కూడా అదే సంతోషాన్ని వ్యక్తపరుస్తూ ఆరాధన స్థలం నిర్మాణాన్ని పర్యవేక్షిస్తున్నారు. ప్రారంభోత్సవంకొరకు వారూ, సంఘస్తులు సంతోషంగా ఎదురుచూస్తున్నారు.

ఓ టి.వి. ఛానల్లో అపో. అద్దంకి రంజిత్ ఓఫీర్ ఇలా అన్నారు...

# అల్లా దేవుడని నేను చెప్పలేదు



**మంత్రశక్తులు ఉన్నాయి! మాంత్రికులూ ఉన్నారు!! అనిపించే బోధను చేశారు. నన్ను గెలిచినవాడు భూమండంలోనే లేడు. ఓఫీర్ ఎవరితోను ఓడిపోలేదు. ఓడిపోడు. నేను వేటిని గూర్చి మాట్లాడినా చివరకు యేసునే ప్రకటిస్తాను. అందువల్ల మొదటి విషయాలకంటే చివర్లో యేసుని గూర్చి చెప్పినదాన్నే మీరు తీసుకోవాలి.**

# విదేశాలు వెళ్లేదెందుకు? దేవుని జ్ఞానాన్ని ప్రకటించుటకా? లేక ముష్టికా?




❑ నీకున్న జ్ఞానాన్ని గూర్చి విని విదేశీయులు నిన్ను పిలిచారా?

❑ లేక ఆ నెపంతో అక్కడ ముష్టెత్తుకొని ఇక్కడ ఆస్తులు కూర్చుకొనేందుకా?

❑ అక్కడ ముష్టెత్తుకున్నవారు ఇక్కడ ముష్టోళ్లుకారా?

❑ ముష్టిబ్రతుకులకే ఇంతటి దర్పమా? కలిసేందుకు అపాయింట్‌మెంటు ఉండాలా? ఇది అనేకమంది కాపర్ల, విశ్వాసుల మాట. 'దేశ విదేశాల్లో వాడబడుచున్న' అని ప్రకటించుకొంటున్న వారే ఈ ప్రశ్నలకు జవాబు చెప్పాలి!

❑ విదేశాలు వెళ్లేది క్రీస్తు జ్ఞానాన్ని ప్రకటించుటకే అన్న వాళ్లు ఎందరుంటారు? వెళ్లి దండుకోకుండా వచ్చామని చెప్పగలవాళ్లు మరెందరుంటారు? ఇవన్నీ శేషప్రశ్నలేనా? వీటికి సాక్ష్యాలతో సహా జవాబిచ్చు వారు బహుధన్యులు. అట్టి వారెక్కువవాలని కోరిక విశ్వాసులు, కాపర్లది, 'క్రైస్తవనాడు'లో ప్రచురింపబడే ఇట్టి శీర్షికలపై స్పందించేవారు వారి స్పందనలను విశాఖలో గల ప్రధాన కార్యాలయానికి పంపాలి- ఎడిటర్.

# వీరు చెప్పేదేంటి?


పి.డి. సుందరరావు


రంజిత్ ఓఫీర్

సంభ్రమాశ్చర్యాలను కలిగించే దైవజ్ఞాన నిగూఢాంశాలతోబాటు విశ్లేషణలు.

వివాదాలకు, వితండవాదాలకు స్వస్తిచెప్పే దైవజ్ఞాన వివరణలు... ఖండింపశక్యంకాని వివరణాత్మక రచనలకు పెట్టిందిపేరని మీరు అభిమానిస్తున్న 'క్రైస్తవనాడు'ల్లో! త్వరలో చదవండి! ఆశ్చర్య చకితులుకండి!! దేవుని స్తుతించండి. వాక్యమేం చెబుతుందో మాత్రమే పరీక్షించండి.

★ ఘనులైన వారియొద్దకు పోయెదను వారితో మాట్లాడెదను, వారు యెహోవా మార్గమును, తమ దేవుని న్యాయవిధిని ఎరిగినవారై యుందురుగదా అని 'నేననుకొంటిని' అయితే ఒకడును తప్పకుండా వారు కాడిని విరిచినవారు గాను కట్లను తెంపుకొనినవారుగాను ఉన్నారు.

'నేననుకొంటిని' అని పై వాక్యంలో కనబడుతుంది. అలా ఎవరినీ ఘనులనుకొనేవారిగా 'క్రైస్తవనాడు' పాఠకులు ఉండరాదన్నదే మా కోరిక. దేవుడే ఘనుడు.. అందుకే వివరణలు. -ఎడిటర్

# సెప్టెంబర్...నాడు!

**సెప్టెంబర్ 2**

❖ క్రీ.శ.1752లో స్కాట్లాండులో తప్ప బ్రిటీష్ సామ్రాజ్యం అంతటా గ్రెగోరియన్ క్యాలండర్ అమల్లోకి వచ్చింది. పోప్‌గ్రెగోరియన్ 1582లో రూపొందించిన ఈ క్యాలండర్‌ను మిగిలిన యూరప్ దేశాలన్నిటికన్నా దాదాపు చివరగా ఆమోదించింది బ్రిటనే.

క్రీ.శ. 1792లో ఫ్రెంచి విప్లవానంతరం ఒక్క రోజులో 2000 మంది దేశద్రోహుల్ని ఊచకోత కోశారు. 'సెప్టెంబరు హత్యలు'గా అవి ప్రసిద్ధి పొందాయి.

**సెప్టెంబర్ 3**

క్రీ.శ.1939లో సెప్టెంబరు 1న నాజీలు పోలండు పై దాడిచేయడాన్ని నిరసిస్తూ ఫ్రాన్స్, బ్రిటన్, న్యూజిలాండ్,ఆస్ట్రేలియా దేశాలు జర్మనీ పై యుద్ధం ప్రకటించడంతో రెండో ప్రపంచ యుద్ధం అధికారికంగా మొదలైనట్లయింది.

**సెప్టెంబర్ 4**

క్రీ.శ 1888లో తాను రూపొందించిన రోల్‌ఫిల్మ్ కెమెరాను 'కొడాక్ పేరుతో రిజిస్టర్ చేయించిన జార్జ్ ఈస్ట్‌మన్ దానికి పేటెంటు హక్కులు పొందాడు.

క్రీ.శ. 1940లో రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఒక జర్మన్ జలాంతర్గామి అమెరికన్ నౌకపై దాడిచేసి ముంచేసింది. దాంతో.... అప్పటి దాకా తటస్థంగా ఉన్న అమెరికా యుద్ధరంగంలోకి అడుగుపెట్టింది.

**సెప్టెంబర్ 5**

క్రీ.శ. 1988లో పత్రికలపై నియంత్రణ కోసం రాజీవ్‌గాంధి ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'డిఫమేషన్ బిల్లు'ను దేశవ్యాప్తంగా పత్రికలన్నీ నిరసించాయి. ఆగష్టు 30న లోక్‌సభ ఆమోదం పొందిన ఈ బిల్లును సెప్టెంబరు 5న రాజ్యసభలో ప్రవేశ పెట్టాలన్నది ప్రభుత్వ ఆలోచన. కానీ వెల్లువెత్తిన నిరసనగళాలకు భయపడి ఆనిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.

**సెప్టెంబర్ 6**

క్రీ.శ 1522లో పోర్చుగల్ నావికుడు ఫెర్డినాండ్ మాగల్లాన్‌కు చెందిన నావ 'విక్టోరియా' ప్రపంచాన్ని చుట్టిన తొలి నౌకగా చరిత్ర సృష్టించింది.

**సెప్టెంబర్ 7**

క్రీ.శ. 1776లో టర్టిల్ అనే జలాంతర్గామి సాయంతో బ్రిటన్‌కు చెందిన ఈగిల్ అనే నౌకకు టైంబాంబు అమర్చే ప్రయత్నం చేసింది అమెరికా. చరిత్రలోనే ఇది తొలి సబ్‌మెరైన్ దాడి.

క్రీ.శ. 1998లో స్టాన్‌ఫోర్డ్ విశ్వవిధ్యాలయ విధ్యార్థులు లారీపేజ్, సెర్గీ బ్రీన్ కలిసి గూగుల్ సెర్చ్ ఇంజిన్‌ను రూపొందించారు.

**సెప్టెంబర్ 8**

క్రీ.శ. 1962లో టిబెట్ సరిహద్దుల్లోని మెక్‌మోహన్ రేఖను దాటి చైనా సైన్యం భారత్‌లోకి చొరబడింది. చౌ-ఎన్‌లై, నెహ్రూల నడుమ కుదిరిన పంచశీల ఒప్పంద స్ఫూర్తిని కాలరాసి ఆ దేశం మనదేశంలోకి చొరబడింది.


## క్రైస్ట్ గాస్పెల్ సొసైటీ

ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లా

### శుభాకాంక్షలు


**K.Rajakumar**
General Secretary


**K.Sudhakar Babu**
Chairman

ప్రభువును మన రక్షకుడైన యేసుక్రీస్తు కృప వల్ల 'క్రైస్తవనాడు' పేపరు క్రైస్తవ సమాజ హృదయాలలో గత 5 సంవత్సరములుగా నిలిచింది. ఇప్పటివరకు విస్తృత సమాచారాన్ని అందించి 6వ సంవత్సరములోనికి ప్రవేశిస్తున్న శుభసందర్భములో మా చర్చి తరపున మరియు మా క్రైస్ట్ గాస్పెల్ సొసైటీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు. 'క్రైస్తవనాడు' ఎడిటర్ గారికి, వారి కుటుంబానికి, వారి సహకారులకు మా అభినందనలు.

దేవుడు 'క్రైస్తవనాడు' పేపరును మన రాష్ట్రంలోనే కాకుండా దేశమంతా వ్యాపించి, మారుమూల గ్రామాల్లో ఉన్న క్రైస్తవ సమాజానికి సహితం సత్యాన్ని అందిస్తుందని ఆశిస్తున్నాము. దేవుడు బ్రదర్ కనకరాజు అన్నను మరియు వారి కుటుంబాన్ని మరింతగా దీవించాలని ప్రార్థిస్తున్నాము.

And also other members,
K.Sathish, K.Ratnakumari,K.Sujatha, K.Kishore Babu, P.Raja

## మదర్ థెరిస్సా వెల్‌నెస్ న్యూట్రీషియన్ వరల్డ్

సెల్యులార్ న్యూట్రిషియన్ అనే పౌష్టిక ఆహారం ద్వారా మంచి ఆరోగ్యం పొందగలరు!


ప్రస్తుతం మందులతోనే బ్రతికేవారు.. ఇక ముందు మందుల అవసరం వద్దనుకునే వారు సంప్రదించండి.

జీవితాంతం వాడాల్సిన మందులు మాని, జీవితాంతం మా సెల్యులార్ న్యూట్రిషియన్ ద్వారా పౌష్టికాహారం పొంది ఆరోగ్యవంతులవగలరు.

**ప్రత్యక్ష డెమో కొరకు కార్యాలయాన్ని సందర్శించండి**

ఉ॥6గం॥ల నుండి 11గం॥ల వరకు

కార్యాలయం: Beside Good Shepherd Lutheran Church, Santhinagar, Nr. Coromandal Gate, Sriharipuram-Gwk Main Road, Visakha-11. Ph:9160883287, 9292952477.



దేవుడిచ్చు అనేక కిరీటములలో ఒక ఆశీర్వాదకరమైన కిరీటము సంవత్సరమను దయాకిరీటము. ఆ కిరీటమును భూషణముగా ధరించిన 'క్రైస్తవనాడు'కు నాడు నేడు మరి ఏనాడు ఆపజాలని క్రైస్తవ పత్రికగా దేవుని మహిమార్థము ఎదగాలని ఆశీస్తున్నా. 6వ ఏట ప్రవేశించిన 'క్రైస్తవనాడు' మరిన్ని ఆధ్యాత్మిక ఉజ్జీవాలను కలిగించే దేవుని వాక్య మర్మములను క్రైస్తవ లోకానికి బహుగా అందించాలని ఆశిస్తూ.....


**రైట్.రెవ.డా.పి. శామ్ కుమార్**
డైరెక్టర్, మిషన్ ఫర్ విజన్, విశాఖ

WISHING "CHRISTANAADU" ALL SUCCESS IN SPREADING THE GOSPEL OF JESUS CHRIST TO THIS PERISHING WORLD. MAY GOD BLESS YOU AND FULFILL ALL THE DESIRES OF YOUR HEART.

PASTOR. **SAMUEL TATIKONDA**
BURN AND SHINE WORSHIP CENTRE
VISAKHAPATNAM



# క్రీస్తులో ఫలించిన ఆచార్య ఆరార్కే!



*భీమవరం,ఆగష్టు9:* ఆచార్య ఆరార్కేమూర్తి జ్ఞాపకార్థం భీమవరంలో క్రీస్తుసంఘం అధినేత మేడిది జాన్సన్ ఆధ్వర్యంలో కూటమి జరిగింది. ఈ కూటమిలో ఆరార్కే కుమారుడు రాయసం పృధ్వీరాజ్, గిరిజ దంపతులు పాల్గొన్నారు. ఆరార్కేకు అభిమాన గాయకులైన గాస్పల్ సింగర్ దియ్యాప్రసాదరావు, యేసుపాదాలు పాల్గొని పాటలు పాడారు. విశ్వాసులను అలరించారు. గాయకులు దియ్యాప్రసాదరావు మన ఎడిటర్‌కు అభిమాన గాయకులేనన్నది 'క్రైస్తవనాడు' పాఠకులకు విదితమే. క్రైస్తవులను బలపరచే కార్యక్రమాలు చేసన్తా నేనున్నానంటూ భరోసా నిస్తుంటారని మేడిది జాన్సన్‌ను గురించి అనేకమంది విశ్వాసులు, కాపర్లు సాక్ష్యమిస్తుంటారు. ఈ కార్యక్రమంలో సుమారు 6మండలాలకుచెందిన కాపర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆరార్కేను గురించి 'ఆత్మీయ జ్ఞాపిక' అనే సిడిని విడుదలచేసి అందరికీ ఇచ్చారు 'మోక్ష మార్గము' టీవి బోధకులు రజనీకాంత్, కార్యక్రమంలో పాస్టర్లు రమేష్, సూర్యప్రకాష్, సత్యప్రకాష్, పట్టాదేవరాజ్ తదతరులు పాల్గొన్నారు. 'పరిచారకులు గొప్పవాళ్లు' అని ఆరార్కేను గుర్తుచేస్తూ ముఖ్యప్రసంగీకులైన దేవదాస్ అనేక విషయాలను విశ్వాసులు, కాపర్లతో పంచుకొంటూ ప్రసంగించారు. క్రీస్తునందు ఉన్నవారు ఫలించువారు. దైవజనులను కనడమే ఫలించడం అంటూ ప్రసంగిస్తూ ఆరార్కే బహుగా ఫలించిన వారని గుర్తుచేసారు.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు | ఒక అద్భుతం

ఒక రోజు పేతురు, యోహాను పగలు మూడు గంటలప్పుడు మందిరానికి వెల్తున్నారు. అది ప్రార్ధనా సమయం. కొందరు ఒక పుట్టు కుంటి వాణ్ణి ప్రతిరోజూ మోసుకుని వెళ్ళి ఒక ద్వారం ముందు దించేవాళ్ళు. దీన్నే సౌందర్య ద్వారం అనేవాళ్ళు. మందిరంలోకి ప్రవేశించే వాళ్ళనుండి ఆ కుంటివాడు భిక్షమెత్తుకుంటూ ఉండేవాడు. ఈ కుంటి వాడు, పేతురు, యోహానులును ఆలయంలోకి ప్రవేశించబోతుండగా చూసి వాళ్ళను భిక్షమడిగాడు. పేతురు అతని వైపు తదేక దృష్టితో చూసాడు. యోహాను కూడా అలాగే చూసాడు. పేతురు ఆ కుంటివానితో, "మావైపు చూడు!" అని అన్నాడు. ఆ కుంటివాడు వాళ్ళేదైనా యిస్తారని వాళ్ళవైపు చూసాడు. అప్పుడు పేతురు. "నా దగ్గర వెండి, బంగారాలు లేవు కాని నాదగ్గరున్నదాన్ని నీకిస్తాను. "యేసుక్రీస్తు పేరిట నడువు" అని అంటూ, అతని కుడిచేయి పటుకుని లేపాడు. వెంటనే ఆ కుంటివాని చీలమండలకు, పాదాలకు బలం వచ్చింది. అతడు గంతేసి నిలబడి నడవటం మొదలు పెట్టాడు. తదుపరి అతడు నడుస్తూ గంతులేస్తూ దేవుణ్ణి స్తుతిస్తూ వాళ్ళతో సహా మందిరంలోకి ప్రవేశించాడు. మందిరంలో ఉన్న వాళ్ళంతా అతడు నడవటం, దేవుణ్ణి స్తుతించటం చూసారు. భిక్షమెత్తుకోవటానికి మందిరంలోని సౌందర్య ద్వారాం ముందు కూర్చునే వాడు అతడేనని గుర్తించారు. జరిగింది చూసి వాళ్ళుభయపడి దిగ్భ్రాంతి చెందారు.

ఇది యేసు ప్రభువు చేసిన అద్భుతం కాదు. ఆయన పేరుతో ఆయన శిష్యుడు చేసినది. మందిర ద్వారానికి బయట కూర్చుని అడుక్కునే కుంటివాడు. నడుస్తుంటే చూపరులు దిగ్భ్రాంతి చెందారట. ఈ విషయం మనలను మాత్రం ఆశ్చర్యచకితులను చేయటం లేదా? యేసు దేవుడని నమ్మేవారికి ఆయన అద్భుతాలు చేసాడంటే అందులో ఆశ్చర్యపడవలసిన పని లేదు. అయితే ఇది ఆయన్ని నమ్మిన మనుష్యులు చేసిన అద్భుతం. ఇలాంటి అద్భుతాలు, వారికి, యేసుక్రీస్తుకు ఉన్న సంబందాలు, బైబిలులో ఒక భాగమైన క్రొత్త నిబంధనలోని అపోస్తులుల కార్యములు అనే విభాగంలో కనిపిస్తాయి.

అది 385 పేజీలు కలిగిన గ్రంథం. మాకు వ్రాస్తే ఉచితంగా పంపిస్తాం.

**నిరీక్షణ**

ఇదీ అడ్రసు
పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,
విశాఖపట్నం-13.

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!



బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా' బోధంటే కథలు చెప్పుటా?

**★ నేను మాటలాడినను సువార్త ప్రకటించినను, జ్ఞానయుక్తమైన తియ్యని మాటలను వినియోగింపక, పరిశుద్ధాత్మయు దేవుని శక్తియు కనుపరచు "దృష్టాంతములనే" వినియోగించితిని.**

ఇప్పుడైనా, మరెప్పుడైనా క్రైస్తవులందరు పై వాక్యాన్ని బట్టి మాత్రమే బోధించాలి. బోధ మధ్యలో చెప్పే ఉపమానాలు దృష్టాంతములైనవిగా ఉండేట్లు చూచుకోవాలి. అనగా లోకంలో జరిగినవై యుండాలి. కంటికి కన్పడేవిగా ఉండాలి. అట్టివాటినే 'దృష్టాంతములు' అంటారు. కథలు చెప్పి సత్యాన్ని బోధించరాదు. కథలకు దృష్టాంతములకు మధ్య చాలా వ్యత్యాసముంది. కథలన్నవి అప్పటికి మాత్రం బాగునట్లన్పించినా, దానివల్ల ఎవరికెట్టి ప్రయోజనం ఉండదు. వాటినే నమ్మితే తదుపరి దినాల్లో అవి నాశన హేతువులుగా కూడా మారగలవు. **దృష్టాంత బోధ దేవునిది.** కథలు కంటికి కన్పడనవి.. సాతానువి. మీకేది కావాలో మీరే నిర్ణయించుకోండి. అందుకు తగ్గ ఫలం తప్పక పొందగలరు.

## మరువలేం..!



అనేకమందిని జర్నలిస్టులుగా మలచిన సీనియర్ జర్నలిస్ట్ లేటు తోట ప్రభాకర్ గార్ని 'క్రైస్తవనాడు' 6వ సం॥లో ప్రవేశించిన సందర్భంలో మరోసారి గుర్తుచేసుకుంటున్నా. వారు నేర్పిన మెళుకువలే ఎన్నోసార్లు నన్ను ప్రభావితం చేస్తుంటాయి. నా ఈ ప్రయాణంలో ప్రతి విషయాన్ని సులభతరం చేస్తున్నాయి. దేవుడు నా తొలినాళ్లలోనే అటువంటి వ్యక్తిని పరిచయం గావించి తన కుమారుడైన యేసుక్రీస్తు ద్వారా చూపిన మార్గంలో నన్ను పయనింపజేస్తున్నారు. అందుకు 'దేవునికి స్తోత్రము'.

*-ఎడిటర్ వై. కనకరాజు*

## కృతజ్ఞతలు



తోట ప్రభాకర్ గారు పరిచయం చేసినప్పటినుంచి అనగా 'క్రైస్తవనాడు' రెండో పేపరు నుంచి వినయ్‌ప్రింటర్స్ అధినేత బొడ్డేపల్లి మురళీ గారు మాకు అందిస్తున్న సహకారం మరువలేనిది. 'క్రైస్తవనాడు' పాఠకుల చేతికి సక్రమంగా అందుటకు ఆయన మా యెడల చూపిన ప్రేమ ఓ కారణమని చెప్పుట మాకెంతో ఆనందాన్నిస్తుంది. ఈ సందర్భంలో వారికి మా కుటుంబం తరపున కృతజ్ఞతలు చెబుతున్నా!

*-ఎడిటర్ వై. కనకరాజు*

**లోకోక్తులు : మన పుట్టుక సహజసిద్ధం. పోయేటప్పుడూ అలానే ఉండాలి. ఎవరికో జెరాక్సు కాపీలా పోకూడదు. - జాన్ మెనన్.**

**మంచి పుస్తకం మన చేతిలో ఉండటం అంటే, దారి చూపించే దీపం చేతిలో ఉన్నట్టే - ఎజ్రా ఫౌండ్**

## ప్రభువునందు నిద్రించిన శ్రీమతి వడ్డాది సత్యవతి




<u>యలమంచిలి :</u> బ్రదర్ పాల్ రెడ్డి శ్రీమతియైన సత్యవతి ప్రభువునందు నిద్రించారు. జ్ఞాపకార్థ కూటమి సెప్టెంబర్ 3న జరిపారు.అనేకులు హాజరై బ్రదర్ పాల్ రెడ్డిని, కుటుంబాన్ని ఓదార్చారు. వారి కోసం ప్రార్థించారు.

## ప్రభువునందు నిద్రించిన కుమారి బేత రత్నమ్మ

*రాజం, శ్రీకాకుళం జిల్లా:* స్థానిక సిబియం చర్చి సంఘస్థురాలు సువార్తికురాలైన కుమారి బేత రత్నమ్మ ఆగస్టు 16న ప్రభువునందు నిద్రించారు. ఆ పరిసర ప్రాంతాల్లో ఆమెను ఓ గొప్ప సువార్తికురాలుగా విశ్వాసులు చెబుతారు. ఆమెను 'సువార్త రత్నం' గా అభివర్ణిస్తారు. ప్రముఖులెందరో ఆమెను గుర్తుచేసుకొని నివాళులు అర్పించారు. ఆమె సేవలు అనేకులకు మాదిరిగానున్నాయని చెప్పుకున్నారు.

## పుట్టినరోజు శుభాకాంక్షలు




అభిషేక్ (మెదక్ జిల్లా)
ఆగస్టు 15




దినేష్ (మెదక్ జిల్లా)
సెప్టెంబర్ 19




స్టీవెన్ సన్ (మెదక్ జిల్లా)
సెప్టెంబర్ 7



కృష్ణ (మెదక్ జిల్లా)
ఆగస్టు 15



రెవ. ఎమ్. జాన్ మిల్టన్ (విశాఖ)
ఆగస్టు 24



బ్రదర్ బి.ఎస్. ప్రకాష్ (విశాఖ)
ఆగస్టు 22

బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను
పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!

## 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా '

# పరలోకముంది!

**పరలోకపు ఊహాచిత్రాలను ప్రచురించి పరలోకముందని చెప్పుకొనే దౌర్భాగ్యపు స్థితి క్రైస్తవులకు లేదు, రాదు! దేవుని వాక్యాన్ని బట్టి పరలోకముందని నిరూపించి, ప్రశ్నించి, ఒప్పించే ఆశ్చర్యకర సంగతులతో సాగే బ్రదర్ వైకెయార్ రచన...**

అవును, పరలోకముంది. నరకమూ వుంది. క్రైస్తవనాడు వివరణలు చదవండి. ఆశ్చర్యకర ప్రశ్నలు, జవాబులు మిమ్మల్ని అబ్బురపరుస్తాయి. మీ ప్రశ్నలేవైనా ఆయావివరణల పై వుండే సంధించండి.. మరింత తెలుసుకుంటారు. మీరు తెలుసుకొని నమ్మేది మాత్రమే సాధ్యమైనంత మట్టుకు అందరికీ తెలపండి. అందుకు 'సువార్త సుళువుగా' అన్న శీర్షికను ఫాలో అవండి.

పరలోకానివని ఏవో బోమ్మలు చూపి శాస్త్రాతీతంగా, నమ్మమని క్రైస్తవనాడు చెప్పదు, అలా చెప్పినవారు పరలోకమని చూపే గ్రాఫిక్ చిత్రాలను ప్రచురించువారు బైబిలును చదివి గ్రహింపనివారే, బైబిలు ఎరుగనివారే, అట్టివారు దేవుని గురించి, ఆయన కుమారుడైన యేసుక్రీస్తును గురించి ఇంకేం చెప్పగలరు?శాస్త్రీయ నిరూపణకు నిలిచేవిదంగా బైబిలును బట్టి.. లోకాన జరిగిన, జరుగుతున్న 'దృష్టాంతములను' బట్టి మాత్రమే బ్రదర్.వైకెయార్ ఇస్తారు, చదవండి.. స్పందించండి.. నిజానిజాలేంటో తెలుసుకోండి.. నిజాలను మాత్రమే మనతరం, భావితరం వారికి మనమందించాలి. మూఢభక్తి, మూఢనమ్మకాలను మాత్రం కాదన్నది క్రైస్తవులమైన మనందరం ఎరగాలి.

ఇవే గాక త్వరలో అని ఇప్పటివరకు క్రైస్తవనాడులో ప్రకటింపబడిన అనేక సంగతులను గూర్చి సవివరంగా లేఖనానుసారంగా వివరిస్తాం. అందువల్ల రాబోవు క్రైస్తవనాడు పేపర్లను మిస్అవకండి.

చందాదారులకు మాత్రమే క్రైస్తవనాడు క్రమంగా పంపబడుతుందని గమనించండి.

## చాకిరేవు

-ఎడిటర్

❑ బైబిలు బయల్పరచింది ఒక్క దేవున్నా? ఇద్దరినా? ముగ్గురినా? లేక అనేకులనా?

❑ యేసుక్రీస్తు ఫొటో ఉండొచ్చా ఉండకూడదా?

❑ పాస్టర్లు ప్రార్థిస్తేనే రోగాలు నయమవుతాయా?

❑ లైవ్ ప్రోగ్రాంల ద్వారా విశ్వాసులకు ఒరిగేదేంటి?

❑ సంఘాల్లో స్త్రీ మౌనంగా ఉండాల్సిందేనా? వాయిద్యాలు వాయించరాదా? క్రీస్తు సంఘం తప్ప అన్ని సంఘాలు నరకానికి పోవాల్సిందేనా?

❑ మనుష్యులు జన్మత: పాపులా?! మనుష్యులు జన్మత: పాపులన్నది బైబిలు సమర్థిస్తుందా? అలా బోధించువారు దుర్బోధకులేనా?

**యేసు నామములో స్వస్థత విడుదల కొరకు**

**సంప్రదించండి**

**ఫోన్స్: 9346285857, 9293718318**

❑ పావురము పరిశుద్ధాత్మ దేవుడా? అలా చెప్పేవారికి, చూపేవారికి బుద్ధిజ్ఞానం ఉందంటారా? త్వరలో....






'క్రీస్తు సంఘము' ఆధ్వర్యంలో


# సువార్తికుల సదస్సు




***విశాఖపట్నం,ఆగష్టు15-19:*** విశాఖవేలీ బైబిల్ కాలేజీ డైరెక్టర్ శామ్యూల్‌రాజు, వారి కుమారుడు జాన్‌డీన్‌లు గాజువాకలోగల వారి కాలేజీలో 'సువార్తికుల సదస్సు' జరిపారు. ఈ సదస్సులో పాల్గొనేందుకు శ్రీకాకులం, విజయనగరం జిల్లాల నుంచి కూడా కాపర్లు వచ్చారు. 'క్రీస్తుసంఘము'లో ఎవరెలాంటి పాత్ర వహించాలో తెలుపుతూ బోధలు సాగాయి. దూరప్రాంతాలనుంచి వచ్చిన వారికి అక్కడ ఉండే ఏర్పాట్లు, ఒకవైపు చార్జీలు ఇచ్చారు. బోధకులుగా బ్రదర్ రస్సెల్‌జి.బెల్, బ్రదర్ జాన్ ఓనియల్‌లు అమెరికా నుంచి రాగా, ద్రాక్షారామంలోనున్న క్రీస్తుసంఘ డైరెక్టరు టి.ప్రసన్నవిజయ్‌కుమార్‌లు వచ్చారు. డైరెక్టర్ సామ్యుల్‌రాజు, బ్రదర్ జాన్‌డీన్ కూడా వాక్యాన్ని బోధించారు. 'సంఘము' అన్న అంశంపైనే బోధసాగింది. నాలుగురోజులు జరిగిన ఈ సదస్సు తమనెంతో బలపర్చిందని హాజరైనవారన్నారు. చివరిరోజున సదస్సు ముగిసిన తర్వాత డైరెక్టరు సామ్యూల్‌రాజు, వారి కుమారుడు బ్రదర్ జాన్‌డీన్‌లు భోధకులుగా వచ్చిన విదేశీయులను, బ్రదర్ టి.ప్రసన్నకుమార్‌లను తగురీతిగా సన్మానించారు. హాజరైన అందరికి కృతజ్ఞతలు తెలిపారు.




# ఉపవాస ప్రార్థనా పండుగలు





**విశాఖపట్నం:** స్థానిక సుబ్బలక్ష్మీ కళ్యాణమండపంలో 21దినాలు ఉపవాస ప్రార్థనా పండుగలు జరిగాయి. ఈ ప్రార్థనల్లో విశ్వాసులు అనూహ్యంగా పాల్గొన్నారు. ఉదయం, సాయంత్రం జరిగిన



ప్రార్థనల్లో డా.పి.జె.స్టీఫెన్‌పాల్ వాక్యంతోబాటు అనేకుల విడుదల, స్వస్థతలకొరకు ప్రార్థించారు. ఇలాంటి ప్రార్థనలు మునుపెన్నడూ చూడలేదని విశ్వాసులు చెప్పుకున్నారు. 21రోజులు ఓ కళ్యాణమండపంలో జరుపుటయేగాక పోర్ట్‌ట్రస్ట్ ఆడిటోరియంలో ఆగష్టు15న యూత్ కాన్ఫరెన్సు కూడా డా.పి.జె.స్టీఫెన్‌పాల్ జరిపారు. ఆయన పరిచర్యలను అనేకులు అభినందిస్తున్నారని కొందరు స్థానిక కాపర్లు సహితం చెప్పుకొనుట విశ్వాసులను ఆనందింపజేసింది. దేవుని మహిమపరుచటలో డా.పి.జె.స్టీఫెన్‌పాల్ మరియు వారి ప్రార్థనాసహకారులు ముందుంటారని వారి నెరిగినవారు బలంగా సాక్ష్యమిస్తుంటారు. వారింకా ఆయన గురించి చెబుతూ అవకాశమున్నంత మేర డా.పి.జె.స్టీఫెన్‌పాల్ చాలా మందికి ప్రార్థనా సహకారములు అందిస్తుంటారన్నారు.

6వ సంవత్సరంలోకి
ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు
శుభాకాంక్షలు
పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్
గాజువాక
బిషప్ స్టీఫెన్ ప్రసాద్, ఛైర్మన్
బిషప్ డా. డి.ఎస్. రాజు, ప్రెసిడెంట్
పాస్టర్ ఎస్. రవి కుమార్, డైరెక్టర్

లివింగ్ గాడ్ మినిస్ట్రీస్
తిరుపతి, చిత్తూరు జిల్లా
శుభాకాంక్షలు
ప్రభు యేసు నామములో 'క్రైస్తవనాడు' సంపాదకులు బ్రదర్ వై. కనకరాజు గారికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతున్నాము.
"అనేకులు పని ప్రారంభించవచ్చును కాని మీ ప్రయత్నము దేవుని ద్వారా కలిగింది గాబట్టి అది 5 వసంతాలు పూర్తి చేసుకొని 6వ యేట ప్రవేశించ గలిగినది." దేవుడు మరెక్కువ దీవెనలు ఐశ్వర్యాన్ని మీకు దయచేయాలని ప్రార్థిస్తున్నాము.


ప్రభువు సేవలో... పాస్టర్ డానియేల్ అబ్రహాము

# 6వ సంవత్సరంలో ప్రవేశించిన 'క్రైస్తవనాడు' పేపరుకు శుభాకాంక్షలు





























































*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, Flat No. 208,Ramya Residency, Ambedkar Nagar, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh. Ph : 9346960601,9490266640. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*